ప్రజాశక్తి
శనివారం 7 డిసెంబర్ 2024
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఉపాధి అవకాశాలు, సంపద సృష్టే లక్ష్యం

సమ్మిట్‌లో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

- నాలెడ్జ్ ఎకానమీ భవిష్యత్తు నగరంగా విశాఖ
- 'డీప్ టెక్ ఇన్నోవేషన్ సమ్మిట్'లో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో : ఉపాధి అవకాశాలు, సంపద సృష్టే తమ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. విశాఖలోని నోవొటల్ హోటల్‌లో శుక్రవారం గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యాన నిర్వహించిన 'నేషనల్ కాంక్లేవ్ ఆన్ డీప్ టెక్ ఇన్నోవేషన్ సమ్మిట్-2024'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'షేపింగ్ ది నెక్స్ట్ ఎరా ఆఫ్ గవర్నర్స్' అనే అంశంపై నిర్వహించిన ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ టెక్నాలజీ అనేది ఒక విప్లవంలాంటిదని అభివర్ణించారు. ఎపిలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాన్ని తన హయాంలో అభివృద్ధి చేశామన్నారు. నాలెడ్జ్ ఎకానమీ భవిష్యత్ నగరంగా వైజాగ్ నిలుస్తోందని కితాబిచ్చారు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని సిఎం తెలిపారు. వైజాగ్‌లో గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ ప్రాజెక్టులో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఎన్‌టిపిసి-ఎపిజెన్‌కో మధ్య ఒప్పందం జరిగిందన్నారు.

స్టాల్‌ను పరిశీలిస్తున్న చంద్రబాబు

డీప్ టెక్నాలజీతో ప్రజా ఆరోగ్య రంగంలో విశేష మార్పులు

డీప్ టెక్నాలజీ సాధనాలు వైద్య సేవల రూపురేఖలను సమూలంగా మారుస్తాయని, పేద ప్రజల జీవితాలలో వెలుగులు తీసుకొస్తాయని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. డీప్ టెక్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడుతూ కొత్త సాంకేతిక పరిష్కారాలతో ప్రజలందరికీ సమానమైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందుబాటులో వస్తాయన్నారు. ఒక వ్యక్తి ఆరోగ్యం ఆ కుటుంబానికి, రాష్ట్రానికి, దేశానికి చాలా కీలకమని చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారత్, స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాలను చేరుకోవడానికి కొత్త ఆరోగ్య మిషన్‌ను స్వీకరించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ప్రజల ఆర్థిక స్తోమతకు తగిన ఆరోగ్య సంరక్షణ సేవలు మిగతా 2లో..

హైటెక్ బాబు.. అవే మాటల డాబు

ఆహార ధాన్యాల కంటే మొబైల్ టెక్నాలజీ గొప్పదంటూ సమర్థన

ఎక్కడా కానరాని మాన్యుఫ్యాక్టర్ రంగం ప్రస్తావన

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో : చంద్రబాబా మజాకా... మరోసారి హై 'టెక్' బాబు అనిపించుకున్నారు. పొద్దున లేచిన్నుంచీ పొద్దుపోయేదాకా 'డీప్'గా టెక్నాలజీనే ప్రతి ఒక్కరూ వాడెయ్యాలంటూ ఆయన శుక్రవారం జరిగిన సమ్మిట్‌లో పదేపదే తనదైన పాత పంథాలోనే మాటలను వల్లెవేశారు. సాంకేతికతను నమ్ముకుంటే ఉపాధి దొరుకుతుందంటూ సలహా మాత్రం ఇచ్చారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలపై నిర్దిష్టమైన పత్రాలేవీ సదస్సులో వెల్లడించలేదు. అందుకు సంబంధించిన ఒప్పందాలేవీ జరగలేదు. ముఖ్యంగా వస్తు సేవల ఉత్పత్తి (మాన్యుఫ్యాక్చర్ సెక్టార్) ప్రస్తావన చేయకపోవడం గమనార్హం. దీనిపై ఒప్పందాలు సైతం జరగలేదు. 1998-2000 మధ్య కాలంలో విద్యుత్ రంగంలో ఆయన ప్రారంభించిన సంస్కరణలను విశాఖలో మరోసారి ఆయన సమర్థించుకున్నారు. అప్పట్లో పిపిపి ఒప్పందాలు, ఆ సంస్కరణల కారణంగా ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణల వ్యతిరేక ఉద్యమాలు జరిగిన సంగతి ప్రజలు ఎప్పటికీ మరచిపోరు. ఎందుకంటే మిగతా 2లో..

ఎన్ఎడి ఉద్యోగులపై అక్రమ సస్పెన్షన్లు ఎత్తివేయాలి

వార్త 2లో..

రెవెన్యూ సదస్సులు ప్రారంభం

వార్త 7లో..

అంబేద్కర్‌కు ఘన నివాళి

వార్త 3లో..

ఎంఎస్ఎంఇలకు ఊతం

మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్రంలో 15 శాతం పారిశ్రామిక ప్రగతి కోసం కృషి చేస్తున్నామని, రానున్న కాలంలో ఎంఎస్ఎంఇలకు ఊతమిస్తామని రాష్ట్ర సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ.1600 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని ఇచ్చేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేస్తోందని అన్నారు. పెద్ద పరిశ్రమలు ఉంటేనే ఎంఎస్ఎంఇలకు అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. శుక్రవారం విశాఖలోని గీతం కాలేజీలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (సిఐఐ) ఆధ్వర్యాన జరిగిన ఎంఎస్ఎంల ప్రొక్యూర్‌మెంట్, డెవలప్‌మెంట్ సమ్మిట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం వైజాగ్ పోర్టు ట్రస్టు మెటీరియల్ మేనేజర్ సిహెచ్.రాం ప్రసాద్ మాట్లాడుతూ దేశంలోని మేజర్ పోర్టుల్లోకెల్లా జెమ్ పోర్టల్ అమల్లో విశాఖ పోర్టు అగ్రస్థానంలో ఉందని అన్నారు. ఫిషింగ్ హార్బర్‌లో మునిగిపోయిన పదుల సంఖ్యలో బోట్లను ఎంఎస్ఎంఇల సహకారంతోనే పోర్టు బయటకు తీయగలిగిందన్నారు. విశాఖపట్నం పోర్టు అథారిటీ (విపిఎ)లో 15 శాతం జెమ్ పోర్టల్‌లో ఎంఎస్ఎంఇల కోసం నమోదు చేసుకున్నారని వెల్లడించారు. జెమ్ పోర్టల్ కాకుండా జెమ్ ప్రొక్యూర్‌మెంట్ సర్వీసెస్ వర్క్సుకు కూడా ప్రత్యేకంగా పోర్టు ఏర్పాటు చేయనుందన్నారు. హెచ్‌పిసిఎల్ సిఎండి తిరుగన్ మాట్లాడుతూ ఎంఎస్ఎంఇలకు మిగతా 2లో..

హెచ్ఎస్ఎల్‌కు రెండు ప్రతిష్టాత్మక అవార్డులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : నౌకా నిర్మాణ పరిశ్రమలో హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (హెచ్ఎస్ఎల్) సృజనాత్మకత, శ్రేష్ఠతకు గుర్తింపుగా న్యూఢిల్లీలోని షాంగ్రిలాలో జరిగిన థర్డ్ పిఎస్‌యు పరివర్తన్ అవార్డు - 2024 కార్యక్రమంలో రెండు ప్రతిష్టాత్మక అవార్డులను అందజేశారు. జలాంతర్గాముల కోసం టగ్స్‌లో వినూత్న ఫెండర్ అమరికకుగాను ఇన్నోవేటివ్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ అవార్డును, ఎస్ఎం (డిజైన్), డైవింగ్ సపోర్ట్ వెసెల్స్‌లో రిట్రాక్టబుల్ థ్రస్టర్లను ఇన్‌స్టాల్ చేసే వినూత్న పద్ధతికిగాను టెక్నాలజీ అడాప్షన్ అవార్డును హెచ్ఎస్ఎల్ గెలుపొందింది. సంస్థ తరుపున ఈ కార్యక్రమంలో తిరుపతి నాయక్ ఆ అవార్డులను అందుకున్నారు.

అవార్డు స్వీకరిస్తున్న తిరుపతినాయక్

పరుగు తీస్తున్న క్రీడాకారులు

ఘనంగా ప్రజా రవాణా సంస్థల క్రీడలు ప్రారంభం

ప్రజాశక్తి - ఆరిలోవ : అఖిల భారత ప్రజా రవాణా సంస్థల క్రీడా పోటీలు శుక్రవారం ఉదయం కైలాసగిరి పోలీసు పెరేడ్ మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. వీటిని ఎపిఎస్ ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ల నారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం విధి నిర్వహణలో ఉండే రవాణా శాఖ ఉద్యోగులకు ఇటువంటి క్రీడలు నూతనోత్సాహాన్ని నింపుతాయన్నారు. మూడు రోజుల పాటు అఖిల భారత రవాణా సంస్థల క్రీడా పోటీల నిర్వహణకు విశేష కృషి చేసిన ఎపి డిజిపి, ఆర్‌టిసి ఎమ్‌డి సిహెచ్.ద్వారకా తిరుమలరావును అభినందించారు. అనంతరం ద్వారకా తిరమలరావు మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల ఆర్‌టిసి డిపోల నుంచి పాల్గొన్న 456 మంది క్రీడాకారులకు 13 కేటగిరీలలో ఆదివారం వరకు పోటీలు నిర్వహిస్తామన్నారు. అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

ఉపాధి అవకాశాలు, సంపద సృష్టే లక్ష్యం

అందుబాటులోకి రావాలన్న మంత్రి తద్వారా వ్యక్తులు ఆరోగ్యవంతులుగా మారతారని చెప్పారు. వారి వల్ల సంపద సృష్టి సాధ్యమవుతుందన్నారు. ఆరోగ్య సేవల విషయంలో రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా ఇప్పటికీ అనేక సవాళ్లు ఉన్నాయని వెల్లడించారు. డీప్ టెక్నాలజీ స్వీకరణకు ఎపి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రజలకు వచ్చిన వ్యాధులు, వాటి తీరుకు సంబంధించి ప్రస్తుతం సమగ్ర సమాచారం అందుబాటులో ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రతిభావంతులైన యువతకు కొదువ లేదన్నారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించడానికి, తద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ కలను సాకారం చేసుకునేందుకు ఒక స్పష్టమైన పాలసీని రూపొందించేందుకు ఒక కమిటీని నియమించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు సత్యకుమార్ విజ్ఞప్తి చేశారు. దీనివల్ల మరింతమంది యువ ఆవిష్కర్తలు ముందుకు వస్తారన్నారు. సదస్సులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, సీనియర్ ఐఎఎస్ అధికారి కృష్ణబాబు, మంత్రులు అనిత, కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సమ్మిట్ వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి.

హైటెక్ బాబు.. అవే మాటల డాబు

ఆ ఉద్యమంలో ప్రభుత్వ తుపాకీ గుళ్లకు ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. సంస్కరణల ఘనత తమ టిడిపి ప్రభుత్వానిదేనంటూ బాబు తనకు తానే కితాబిచ్చుకున్నారు. హైటెక్ సిటీ, హైటెక్ టవర్ల గురించే ప్రజల్లో ఇప్పటికీ చర్చ జరుగుతోందని, ఎవ్వరూ మాట్లాడని సమయంలో గతంలోనే తాను టెక్నాలజీపై మాట్లాడానని డాంబికాలు పోయారు. దేశ జిడిపి 8 శాతం ఉంటే రాష్ట్ర జిడిపి 8.7 శాతం ఉండడానికి తామే కారణమని చెప్పుకొచ్చారు. మొబైల్ ఫోన్‌ల గురించి తాను మాట్లాడినప్పుడు ఆహారధాన్యాల అవసరాల కంటే ఫోన్‌లు గొప్పవా అంటూ తనను గతంలో ప్రశ్నించిన వారే మొబైల్స్ చుట్టూ తిరుగుతున్నారంటూ విమర్శలు గుప్పించారు.

పేదలను దత్తత తీసుకుంటే పేదరికం పోతుందా ?

అధిక సంపద కలిగిన వారు పేదలను దత్తత తీసుకుంటే వారు కూడా ఉన్నత స్థాయిలోకి వస్తారని, తద్వారా పేదరికాన్ని రూపుమాపి ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు కృషి చేయాలని, ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉందని చంద్రబాబు సదస్సులో చెప్పడం అందరికీ విడ్డూరంగా అనిపించింది. పేదరిక నిర్మూలనకు నిర్దిష్టమైన విధానం ప్రభుత్వం వద్ద లేదన్నది దీంతో స్పష్టమైంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా ఉన్న వైజాగ్ స్టీల్‌ప్లాంట్ అంశంపై చంద్రబాబు నోరుమెదపకపోవడం విమర్శలకు తావిస్తోంది.

ఘనంగా ప్రజా రవాణా సంస్థల క్రీడలు ప్రారంభం

అండ్ టేకింగ్ ఆధ్వర్యంలో దేశంలో 10 రాష్ట్రాలకు చెందిన 19 ఆర్‌టిసిల ఉద్యోగులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారన్నారు. కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా టిఆర్ అండ్ డి ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, ఆర్‌టిసి విజయనగరం జోనల్ చైర్మన్ దొన్ను దొర, ఎస్‌టిఆర్‌టియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సూర్యకిరణ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాం ప్రసాద్

ఎంఎస్‌ఎంఇలకు ఊతం

40 శాతం అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టర్బో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సుధాకర్ సుందర్ వెల్, విశాఖపట్నం బార్క్ అధికారి సంజయ్‌సింగ్ పాల్గొన్నారు.

ఆకర్షించిన అనకాపల్లి బెల్లం రుచులు

'మన ఊరు - మన బెల్లం - మన ఆరోగ్యం' పేరుతో గీతం కాలేజీలో జరిగిన సిఐఐ వెండార్స్ సదస్సులో అనకాపల్లి రుచులు పారిశ్రామిక ఔత్సాహికవేత్తలను నోరూరించాయి. అనకాపల్లి పట్టణానికి చెందిన ఇంటర్నేషనల్ ఆగ్రో ఫుడ్స్ ఆధ్వర్యంలో ఎస్.సుజాత శ్రీనివాస్ ఏర్పాటు చేసిన స్టాల్ వద్ద పలువురు సందడి చేశారు.

కుల, మత రాజకీయాలతో నష్టం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా దేశంలో కుల, మత రాజకీయాలు రాజ్యమేలుతున్నాయని ఐద్వా జగదాంబ జోన్ కార్యదర్శి జి.వరలక్ష్మి ఆవేదన వెలుబుచ్చారు. శుక్రవారం సాయంత్రం ప్రసాద్ గార్డెన్స్‌లో అంబేద్కర్ 68వ వర్ధంతిని ఐద్వా ఆధ్వర్యాన నిర్వహించారు. సంఘం జోన్ అధ్యక్షులు కె.మణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. మహిళలపై పెరుగుతున్న దాడులు, హింస పట్ల వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. మద్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.సంతోష్ కుమార్, పైడిరాజు, నాగలక్ష్మి, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎడి ఉద్యోగులపై అక్రమ సస్పెన్షన్లు ఎత్తివేయాలి

అఖిలపక్ష కార్మిక సంఘాల డిమాండ్

రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఎన్‌ఎడిలో 20 సంవత్సరాలుగా వస్తున్న స్టోరేజ్ ఒటి సిస్టమ్‌ను ఏకపక్షంగా రద్దుచేసి, ఆరుగురిపై పోలీసు కేసులు బనాయించి, 36 మందిపై అక్రమంగా సస్పెన్షన్ విధించడం దుర్మార్గమని, వెంటనే అక్రమ సస్పెన్షన్లను ఎత్తివేయాలని, పోలీసు కేసులను రద్దు చేయాలని శనివారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశం ఎన్‌ఎడి యాజమాన్యాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించింది. డిఫెన్స్ కో-ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ రెడ్డి వెంకటరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎన్‌ఎడి మేనేజ్‌మెంట్ చర్యలను నాయకులు తీవ్రంగా ఖండించారు. మహిళా ఉద్యోగులతో అసభ్యంగా మాట్లాడిన చీఫ్ జనరల్ మేనేజర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ రక్షణ రంగంలో నిర్బంధకాండ కొనసాగుతోందని విమర్శించారు. ప్రమోషన్ వద్దన్నందుకు విశాఖలో యూనియన్ ప్రధాన కార్యదర్శికి మేజర్ ఛార్జ్ షీట్ ఇచ్చారన్నారు. ఎస్‌బిసి బ్రిడ్జిపై రాకపోకలను అనుమతించకపోవడం వల్ల అనేక మంది గాయాల పాలయ్యారని, ఒక యువ కార్మికుడు ప్రమాదంలో మృతి చెందాడని తెలిపారు. రోడ్డు చుట్టూ తిరిగి రావడంతో నెలకు రూ.900 పెట్రోల్ ఖర్చు కార్మికులు, ఉద్యోగులపై పడిందన్నారు. తమ భర్తల పరిస్థితి చూసి ఆవేదన చెందిన మహిళలు ధర్నా చేస్తే 46 మంది కార్మికులకు వార్నింగ్ లెటర్లు ఇచ్చారని, ఇది ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. 36 మందిపై సస్పెన్షన్ విధిస్తూ ఎంత దారుణంగా చర్యలు తీసుకున్నారో వివరించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, యూనియన్ నాయకులతో సమస్యలపై చర్చించి, పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవిల్లి నాగభూషణం, సిఎస్‌టియుఐ జిల్లా ఉపాధ్యక్షులు కె.లక్ష్మి, స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ ఉపాధ్యక్షులు కెఎం శ్రీనివాస్, జివిఎంసి ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు పి.వెంకటరెడ్డి, బిహెచ్‌పివి ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి ఆర్.జనార్ధన్, పబ్లిక్ సెక్టార్ కో - ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు, హెచ్‌సిఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఉపాధ్యక్షులు నాగచైతన్య, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం.మన్మధరావు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
E.A.93/2024 in E.A.362/2017 in E.A.165/2007 in E.P.09/2006 in O.S.126/1989 &
E.A.94/2024 in E.A.363/2017 in E.A.166/2007 in E.P.09/2006 in O.S.126/1989 &
E.A.95/2024 in E.A.364/2017 in E.A.167/2007 in E.P.09/2006 in O.S.126/1989

Between:
Smt. Joddumahanti Padmavathi & 4 others ...Claim Petitioners
And
Sri Seerapu Appa Rao & others ...Respondents

NOTICE

To,
R-3: Sri Kothakota Mukhalingam, S/o. Gajapathi, R/at D.No.36-45-61/C & D, Kotha Reddy, Kancharapalem, Visakhapatnam.
R-4: Smt.Kothakota Prabhavathi, W/o. Sri Kothakota Mukhalingam, Rest-do-
R-8: Smt. Dharamala Kondamma, W/o. late Nookaraju, D/o. late Adinarayana @ Adimurthy,"Hindu, aged 49 years, R/at Bapuji Nagar, Kancharapalem, Visakhapatnam.
R-9: Smt. Enireddy Malathi, W/o. E. Mukunda Sekhar Reddy, D/o. late Adinarayana @ Adimurthy, R/at D.No.36-46-54, Reddy Kancharapalem, Visakhapatnam

Please take notice that the above named Claim Petitioners has instituted the above petitions against you and the matter stands posted to **09-12-2024** for your appearance, on that day at **10:30 A.M.,** you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence and necessary orders will be passed.

(By Order of the Hon'ble Court)
T.V.S.K. KANAKA RAJU & M.A.S. PRABHA,
Advocates, Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
O.S.116/2024

Between :
Smt. Pachava Prameela ...Plaintiff
And
Nakka Savithri and 3 others ...Defendants

SUMMONS

To,
Defendant No.3:
Ragathi Athutha Rao S/o. Sattayya, R/at D.No.12-931, Gandhi Nagar, Old Dairy Farm, Visakhapatnam-530040.

Whereas the above named plaintiff has instituted the above suit against you for the relief of permanent injunction and for other reliefs as prayed thereon. The same stands posted to **30-12-2024 at 10:30 A.M.** for your appearance before the Hon'ble Court. You are hereby informed to attend before the above Court on the said date with relevant records either yourself in person or through an Advocate duly instructed by you.Failing which the matter will be decided accordingly as per the material available in your absence.

MKS ASSOCIATES
M.S. VENKATESH,
M.K. SRINIVAS & M. KAUSHIK
Advocates, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
I.A.282/2024 in O.S.116/2024

Between :
Smt. Pachava Prameela ...Petitioner/Plaintiff
And
Nakka Savithri and 3 others ...Respondents/Defendants

NOTICE

To,
Respondent/Defendant No.3:
Ragathi Athutha Rao S/o. Sattayya, R/at D.No.12-931, Gandhi Nagar, Old Dairy Farm, Visakhapatnam-530040.

Whereas the above named petitioner/plaintiff has instituted the above interlocutory application against you under Order XXXIX Rule 1 and 2 of CPC for the relief of interim injunction. The same stands posted to **30-12-2024 at 10:30 A.M.** for your appearance before the Hon'ble Court.You are hereby informed to attend before the above Court on the said"date with relevant records either yourself in person or through an Advocate duly instructed by you. Failing which the matter will be decided accordingly as per the material available in your absence.

MKS ASSOCIATES
M.S. VENKATESH,
M.K. SRINIVAS & M. KAUSHIK
Advocates, Visakhapatnam.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Gr,& 1st Floor, Sri Narayana Bhavan, Saibaba Street, Dabagardens Visakhapatnam
Case No. M. A. 71/2024 in M. A. 99/2023 in S. A. 176/2017

Between :
Smt. Latchubhuktha Ramadevi W/o Rambhuktha, aged 38 years, Residing of D.No. 5-130, Visakha-A Colony, Srikakulam Town and District ... Petitioner/Appellant
And
1. The Authorised Officer, Andhra Bank, Dabagardens Branch, Visakhapatnam and 2 others ....Respondents

To
R2, Smt Latchubhuktha Lakshmi W/o Jaya Ramudu, aged 62 year, resident of D.No.9-13-39/1, Near Bullaiah College, New ResapuvaniPalem, Visakhapatnam -13

NOTICE TO THE RESPONDENT No.2 BY WAY OF PAPER PUBLICATION

Whereas the applicant filed the above petition under SARFAESI Act MA No. 71/2024 in MP No.99/2023 in SA 176/2017 before the Tribunal under Order IX Rule IV R/W Section 19 (25) of The RDDBFI ACT for restore the M.A. 99/2023 after set aside the dismissal order dated. 26-06-2024 and the Hon'ble Tribunal ordered notice to you (R2) on 24-10-2024 by 31-01-2025 in the above **M.A 71/2024, HENCE YOU ARE REQUIRED TO APPER ON 31-01-2025 at 10.30.AM,** in forenoon in person or by pleader duly instructed by you as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default, the application will be heard and determined in your absence.

Given under my hand and the seal of the tribunal on this day of Nov 2024

Assistant Registrar, Debt Recovery Tribunal, Visakhapatnam
Visakhapatnam
Date : 19-11-2024

IN THE HON'BLE COURT OF THE VII SPECIAL MAGISTRATE AT : VISAKHAPATNAM
S.T.C. 4799/2023

Between :
Vasanthula Mohan Rao ...Complainant
And
Brahmmada Venkata Siva Pratap ...Accused

NOTICE

To, **Accused :**
Brahmmada Venkata Siva Pratap, S/o. Chiranjeevi Rao, R/at Nowroji Road, Near Old Sarada Bakery, Maharanipeta, Visakhapatnam-530002

Please take notice that the above named complainant filed the above case against you and the matter stands posted to **16-12-2024** for your appearance. You are hereby directed to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **16-12-2024 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
Bathina Satyanarayana,
Advocate,
Visakhapatnam,
Cell: 8074258948.

IN THE HONOURABLE COURT OF THE 13th ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE AT : GAJUWAKA
M.O.P 348/2024

Between :
Kantamreddi Eswara Rao ...Petitioner
And :
Bankuru Satyanarayana and 2others ...Respondents

NOTICE

To,
Respondent 2 :
M/s united Freight carriers Pvt.Ltd, Rep by its managing Director, Owner at the affending vehicle ie, Lorry bearing No. AP07w4679, office at 7-4-32, Chattipalem, Gajuwaka, Visakhapatnam.

Please take notice that the above M.O.P. 348/2024 Posted to for your appearance on **Dt 17-12-2024 at about 10.30 A.M.** Before The Honourable Court in Person or Throught your advocate. failing which the matter will be decided ex-parte

(By Court order)
I.R GANGADHAR
I.AVINASH
Advocates, Anakapalle
Cell: 9441019870

IN THE COURT OF THE II ADDL.CIVIL JUDGE, (SENIOR DIVISION), VISAKHAPATNAM
E.P.59/2022, O.S. 1614/2010

Between:
Tattikota Priyamvada **....D.H.R./ Plaintiff**
And
Alla Satish **...J.D.R./Defendant**

NOTICE
TO J.D.R U/OR.21 R.37 CPC

Alla Satish S/o Sanyasirao, Aged 43 yrs, D.No.7- 48, Main Road, Gopalapatnam, Visakhapatnam - 530027

Take Notice that above DHR filed an application for your arrest for realization of the above E.P amount and the matter is posted for hearing at 10-30 a.m. on 16-12-2024 before this Court and if you want to contest the matter you may do so either in person or by a duly instructed pleader and if you fail to show cause the matter will be decided in your absence and exparte

S.N.ACHANTA,
ACHANTA HARSHA
Advocates
VISAKHAPATNAM
Mobile: 9989717778

అంబేద్కర్‌కు ఘన నివాళి

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న చంద్రబాబు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ వర్థంతిని విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు నాయకులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : టిడిపి జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి పాల్గొన్నారు. ఎల్ఐసి దరి అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ శ్రద్ధాంజలి ఘటించారు. వైసిపి ఎస్‌సి సెల్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, మాజీ ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్ కుమార్, ఎ.అదీప్ రాజ్, చింతలపూడి వెంకటరామయ్య పాల్గొన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జెవి.సత్యనారాయణ మూర్తి, ఎం.పైడిరాజు పాల్గొన్నారు. భీమ్ నగర్‌లో 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు అంబేద్కర్‌కు నివాళ్లర్పించారు.

ఎంవిపి.కాలనీ : ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు, పూర్వ సీనియర్ సంచాలకులు డాక్టర్ ఎస్.రాజారావు, ఉప సంచాలకులు డాక్టర్ ఇ.కృష్ణారావు, జివిఎంసి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, ఎయు పరిపాలనా భవనం వద్ద జరిగిన కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య జి.శశిభూషణరావు, కాన్వెంట్ జంక్షన్ వద్ద విపిఎ ఎస్‌సి, ఎస్‌టి అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ ఎం. అంగముత్తు పాల్గొన్నారు.

పద్మనాభం : పద్మనాభం జంక్షన్ రెడ్డిపల్లి గ్రామ సచివాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎంపిపి రాంబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఎస్.గిరిబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈశ్వరరావు, ఎ.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మాధవధార : జివిఎంసి 51 వ వార్డు వైసిపి కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ, పైడి శ్రీను, బి.తిరుమలరావు, సారిక సూకరాజు, పొన్నాడ అప్పారావు, కరిమిరెడ్డి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

గాజువాక : పాత వడ్లపూడి, కణితి దళిత కాలనీ, లక్ష్మీపురంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కె.సుబ్బన్న పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, కృష్ణారావు, పారిపల్లి, ఈశ్వరరావు, రమణమూర్తి, కార్పొరేటర్ బోండా జగన్, కోమటి శ్రీనివాసరావు పాల్గొన్నారు. శీలానగర్ యాక్ట్ ఆఫీస్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాయి అప్పారావు, ఆళ్ళమూడి ప్రభాకరరావు, పిఎంఎం వెంకటరావు పాల్గొన్నారు.

ఆనందపురం : మండలంలోని వేములవలస కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి వైసిపి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముత్తం శెట్టి మహేష్, కోరాడ వెంకట్రావు, బంక సత్యం, మజ్జి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం మండల కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఎంపిడిఒ వి.జానకి, గ్రామ కార్యదర్శి చలపతిరావు, పాల్గొన్నారు. పెద్దిపాలెంలో జరిగిన కార్యక్రమంలో దళిత నాయకుడు ఉప్పాడ అప్పారావు, సర్పంచ్ బావిశెట్టి బారతమ్మ వైసిపి నేతలు కూరాకుల వెంకటేష్, గుండు ఎల్లారావు, మీసాల రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉక్కునగరం : జివిఎంసి 87వ వార్డు పరిధి లక్ష్మీపురం, సిద్ధార్థనగర్, కణితి అంబేద్కర్ కాలనీ, పాత వడ్లపూడిలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. 87 వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విజయరామరాజు, పావడ రమణమూర్తి, జాన్ రమేష్, దాలయ్య, ఎటిఎన్. మూర్తి, బలిరెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెంటయ్యనగర్‌లో కెవిపిఎస్, ఐద్వా, సిఐటియు, జివిఎంసి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యాన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కె.కిరీటం, కె.సంతోషం, సరోజినీనాయుడు, ఇమ్మాన్యులు పాల్గొన్నారు.

లీగల్ : విశాఖపట్నం జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యాన న్యాయవాదుల గ్రంథాలయంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బెవర సత్యనారాయణ, ఎస్.కృష్ణమోహన్, దంతా నరేష్ కుమార్, వసంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

గోపాలపట్నం : లక్ష్మీనగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పశ్చిమ నియోజకర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పెతకంశెట్టి గణబాబు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో బంగారు తులసీరాం, నరవ అనూష, ఉప్పాటి శివ, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవ : జివిఎంసి 12వ వార్డు పరిధి పెదగదిలి కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి టిడిపి వార్డు అధ్యక్షుడు గాడి సత్యం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఒమ్మి సన్యాసిరావు, ఒమ్మి అప్పలరాజు, ఒమ్మి పోలారావు, బాలస్వామి పాల్గొన్నారు. 11వ వార్డు పరిధి ఆరిలోవ అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి మేయర్ గొలగాని హరివెంకటకుమారి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అల్లంపల్లి రాజబాబు, కె.మోహన్‌రావు, బాబూరావు, చంద్రరావు, పాల్గొన్నారు. 10వ వార్డు పరిధి బిఎన్ఆర్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి టిడిపి నాయకుడు బలగ సుధాకర్ పూల మాల వేసి నివాళు లర్పించారు. టిడిపి నాయకులు కొండమ్మ, రామచంద్రరావు, బుజ్జమ్మ, కనకరాజు పాల్గొన్నారు.

భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ చిత్ర పటానికి ప్రిన్సిపాల్ ఆర్ మంజుల, వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ విష్ణు మూర్తి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ పిల్లి ప్రేమ ప్రసన్న వాణి పాల్గొన్నారు. ఎండిఒ కార్యాలయం ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహానికి తహశీల్దార్ పైలా రామారావు, ఎండిఒ ఎన్.హనుమంతరావు, ఎంఇఒ ఎం.శివరాణి పూల మాలలు వేసి నివాళులర్పించారు. టి.నగరపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి వైసిపి నాయకులు పొట్నూరు చంద్రశేఖర్, సిరిగిడి ఈశ్వరరావు, పి.అప్పారావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. సింగనబంద పంచాయతీ కృష్ణంరాజుపేట ఎంపిపి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ఎం జి.సత్యనారాయణ, ఎస్ఎంసి వైస్ చైర్మన్ రమణ పాల్గొన్నారు. డైట్ జంక్షన్‌లో జరిగిన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, పాల్గొన్నారు. ముత్తంశెట్టి శ్రీనివాసరావు క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వైసిపి నాయకులు సూర్య ప్రకాశరావు, నరసింగరావు పాల్గొన్నారు. భీమిలిలో అంబేద్కర్ విగ్రహానికి కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాగం లక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గొలుగొండ:మండలంలోని ఏఎల్.పురం మేజర్ పంచాయతీలో అంబేద్కర్ వర్ధంతిని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లోచల సుజాత, కృష్ణదేవిపేట ఎస్సై వై.తారకేశ్వరరావు అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మాడుగుల: మాడుగుల అంబేద్కర్ కాలనీలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ మరువాడ ఈశ్వరరావు, వత్తుల ప్రకాష్, అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అనకాపల్లి : రాజ్యాంగ పితామహుడు అంబేద్కర్ అని ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పిలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహనరావు, డిఎస్‌పి బి.అప్పారావు, సిఐలు టి.లక్ష్మి, టి.కళ్యాణి, ఎస్ఐలు బి.సురేష్‌బాబు, డి.వెంకన్న,పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి మలసాల భరత్ కుమార్ సోదరుడు కుమార్‌రాజా పూలమాలవేసి నివాళులు అర్పించారు. మందపాటి జానీ, జాజుల రమేష్, దాడి నారాయణరావు పాల్గొన్నారు. రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో భీమునిగుమ్మం వద్ద రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు. మామిడిపాలెం జెడ్‌పిహెచ్‌ఎస్‌లో హెచ్‌ఎం శ్రీధర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయి, ఉపాధ్యాయ సిబ్బంది సుబ్బారావు ,వసంతరావు, సుబ్రహ్మణ్యం ,చిన్నబ్బాయి,శ్రీను ,స్వామి, ప్రసాద్, అనిరోజ్,కరుణ జ్యోతి, విజయలక్ష్మి, పట్టాభి, కామేష్, నారాయణరావు,బాల సరస్వతి, ఆచార్యులు, జగదీశ్వరి, లక్ష్మి, దయాసాగర్ ,శైలజ ,పార్థ పాల్గొన్నారు. జనసేన కార్యాలయంలోనాయకులు దూలం గోపి అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు..

మునగపాక :స్థానిక సంతబయలు వద్ద అంబేద్కర్ విగ్రహానికి వైసిపి రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ పూలమాలవేసి నివాళులు అర్పించార సర్పంచ్ దిమ్మల అప్పారావు పాల్గొన్నారు. దళిత కాలనీలో వైసిపి నాయకులు ఆడారి గణపతి అచ్చం నాయుడు అంబేద్కర్‌కు నివాళులర్పించారు. మారిశెట్టి అప్పారావు, బొడ్డేడ రామనాయుడు, ఆడారి కాశి బాబు, పాల్గొన్నారు.

కశింకోట : దళితవాడలో అంబేద్కర్ విగ్రహానికి ఐద్వా జిల్లా కార్యదర్శి డిడి.వరలక్ష్మి, సిఐటియు నాయకులు దాకారపు శ్రీనివాసరావు, కొండబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుమార్, అమ్మాజీ, ఎస్. ఈశ్వరమ్మ ,లక్ష్మి ,సత్యవతి, రాణి, లక్ష్మణ్, అబ్బులు, రమేష్ ,గురయ్యా ,సత్తిబాబు, అప్పల నరసమ్మ, సన్యాసమ్మ, నాగేశ్వరరావు, పోలయ్య, అర్జున పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ కాలనీ, నాలుగు రోడ్లు కూడలిలోని అంబేద్కర్ విగ్రహాలకు మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపిటిసి మొల్లి కష్టమూర్తి పూలమాలలు వేశారు.

సబ్బవరం: స్థానిక దుర్గాంబ కళాసీల కార్యాలయం ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి ఉప్పాడ సత్యవతి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో కళాసీల సంఘం అధ్యక్షుడు బర్ల రమణ పాల్గొన్నారు. దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఉపకులపతి ప్రొఫెసర్ డి సూర్యప్రకాశరావు పూల మాలవేసి నివాళులు అర్పించారు.రిజిస్ట్రార్ డాక్టర్ విశ్వచంద్రనాథ్ మాదాసు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు మద్దిల నానాజీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు వి శ్రీలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కే సుభాషిని దేవి, జిల్లా కార్యదర్శి జి ఎస్ ప్రకాష్ రాష్ట్ర కార్యదర్శి ఎం వెంకట అప్పారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్‌కు గుడాల వేణు, ఎస్ లక్షణ, ఎం.వి.ఆర్ రాహుల్ నివాళులు అర్పించారు. తిమ్మరాజుపేట ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి చెరగడం శివ బాపునాయుడు నివాళులర్పించారు.

యలమంచిలి :దిమిలిరోడ్డు అంబేద్కర్ విగ్రహానికి ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బి.మాణిక్యం, జాయింట్ సెక్రటరీ చందక మంగతాయారు, లక్ష్మీపార్వతి, ప్రసన్నకుమారి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాల్లో అంబేద్కర్ వర్ధంతిలో ప్రసాదరాజు, ఏఇ సుబ్బారావు, ఎంపిటి బోదెపు గోవిందరావు, బెజవాడ నాగేశ్వరరావు, కొల్లి త్రినాథ్ పాల్గొన్నారు. పేట బయ్యవరం ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం బి.ధనలక్ష్మి, పీలా రవీంద్ర, కృష్ణవేణి, వీరభద్రరావు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో బైకిస్టు మృతి

ప్రజాశక్తి -కోటవురట్ల: మండలంలో ఎండపల్లి ప్రధాన రహదారి గ్యాస్ గోదాము సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బైకిస్టు మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు.. పల్సర్ బైక్ పై వెళ్తున్న మేలాసు వరహాలబాబు(55)ని ఆటో ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడిని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి 108 సహాయంతో తరలించారు. చికిత్స పొందుతూ మరణించారు. మృతుడు బికె పల్లి గ్రామంలో పొలం పనులు ముగించుకొని ఇంటికి వెళ్తూ ఉండగా ప్రమాదం జరిగినట్లు స్థానిక ఎస్సై రమేష్ తెలిపారు. ప్రమాదానికి పాల్పడ్డ ఆటో డ్రైవర్ పరార్‌లో ఉన్నట్లు తెలిసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మహిళపై కేసు నమోదు

ప్రజాశక్తి -ఎస్ రాయవరం :నాలుగు మద్యం బాటిళ్లతో దొరికిన మహిళపై కేసు నమోదు చేసినట్లు పాయకరావుపేట ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనువాసు తెలిపారు. శుక్రవారం కొరుప్రోలు మెయిన్ రోడ్డు వద్ద పినపాత్రుని లక్ష్మి షాపు వద్ద తనిఖీ నిర్వహించగా, నాలుగు క్వార్టర్ బాటిళ్ళ మద్యం లభ్యమయిందన్నారు. ప్రజాదర్బార్‌లోసర్పంచ్ కర్రి సూరివేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామంలోని షాపులన్నింటిని తనిఖీ నిర్వహించామన్నారు. ఈ తనిఖీలో లక్ష్మి షాపులో అక్రమంగా మద్యం లభ్యమవడంతో సర్పంచ్ సూరివేణి సమక్షంలో పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో ఎక్సైజ్ సిఐ జిశ్రీనువాసు, కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

ముగ్గురు జూదరుల అరెస్టు

ప్రజాశక్తి -ఎస్ రాయవరం: పేకాట ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్ఐ ఏ.విభీషణరావు తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం... జంగులూరు వెలంపాలెం గ్రామ శివారు కొండపై పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు తన సిబ్బందితో పేకాట శిబిరంపై దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి, 9600 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

బైక్‌ల చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి, దేవరాపల్లి పోలీస్‌స్టేషన్ల పరిధిలో ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్‌పి ఎం.శ్రావణి తెలిపారు. శుక్రవారం డీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విజయనగరం జిల్లా వేపాడ మండలం సోంపురం గ్రామానికి చెందిన గుమ్మడి సురేష్ అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు, దేవరాపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ద్విచక్ర వాహనాన్ని దొంగలించారన్నారు. శుక్రవారం తుమ్మపాల ఏలేరు కాలువ వద్ద నిందితుడిని అరెస్టు చేసి మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితునికి డిక్కీ దొంగతనాలు, చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహనాలకు చెందిన పలు నేరాల్లో నిందితుడు అన్నారు. సమావేశంలో సీఐ విజయ్ కుమార్, ఎస్ఐలు వెంకటేశ్వరరావు, ఈశ్వరరావు పాల్గొన్నారు.

90 మద్యం సీసాలు పట్టివేత

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : మండల కేంద్రంలో అక్రమంగా మద్యం కలిగిన వ్యక్తిని శుక్రవారం అదుపులో తీసుకొని కేసు నమోదు చేసినట్లు బుచ్చయ్యపేట ఎస్ఐ ఎ.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్లో 90 మద్యం సీసాలతో వ్యక్తిని అదుపులో తీసుకుని కోర్టుకు తరలించగా, రిమాండ్ విధించినట్లు తెలిపారు

గంజాయి కేసులో పదేళ్ల జైలు

ప్రజాశక్తి- లీగల్ : ఏజెన్సీ నుంచి మైదాన ప్రాంతానికి గంజాయి ప్యాకెట్లను తరలించి విక్రయిస్తున్న అభియోగం రుజువైనందున ఒక వ్యక్తికి పదేళ్ళ కఠిన కారాగార శిక్ష, రూ.1 లక్ష జరిమానా విధిస్తూ మాదకద్రవ్యాల కేసుల విచారణ న్యాయస్థానం, ఒకటోవ అదనపు జిల్లా న్యాయస్థానం న్యాయమూర్తి ఎం వెంకటరమణ తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో ఆరు నెలలు సాధారణ జైలు శిక్షను అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. ఈ కేసులో ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ జిఎస్ఎన్వి ప్రసాద్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి... 2015 మార్చి 9వ తేదీన రోలుగుంట స్టేషన్ పరిధి బెన్న ధూపాంపేట గ్రామానికి చెందిన బియ్యాల సత్తిబాబు రెండు గోనె సంచుల్లో 40 కేజీల గంజాయిని కొండ ప్రాంతం నుంచి మైదాన ప్రాంతాలకు తరలించి అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా రోలుగుంట అప్పటి ఇన్‌స్పెక్టర్ బి.కృష్ణారావు, ఎస్ఐ హరికృష్ణ పట్టుకొని అరెస్ట్ చేశారు. కోర్టులో నేరాభియోగ పత్రం దాఖలు చేశారు. విచారించిన న్యాయమూర్తి నేరం రుజువైనందున పైవిధంగా తీర్పు చెప్పారు.

సిపిఎం మహా సభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గోపాలపట్నం : పెందుర్తి మండలం సుజాతనగర్‌లో ఈ నెల 28, 29 తేదీల్లో జరిగే సిపిఎం విశాఖ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ గోపాలపట్నం జోన్ కార్యదర్శి బి.జగన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గోపాలపట్నం సిఐటియు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పట్టణ సంస్కరణలను బిజెపి అమలుచేసిందని, గత వైసిపి ప్రభుత్వం పట్టణ ప్రజలపై చెత్తపన్ను, విలువ ఆధారిత ఆస్తి పన్ను భారం మోపిందని తెలిపారు. ఈ పన్నులు చట్ట విరుద్ధమని, రద్దుచేయాలని సిపిఎం ప్రజాందోళన కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత చెత్తపన్నును రద్దుచేశారని, విలువ ఆధారిత ఆస్తి పన్నును కూడా రద్దుచేసి ఎన్నికల వేల ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని కోరారు. విశాఖపట్టణం అభివృద్ధి, స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వరంగ సంస్థల రక్షణ కోసం సిపిఎం అనేక ఉద్యమాలు చేసిందన్నారు.

మహాసభల సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రదర్శిస్తూ పెందుర్తి జూనియర్ కళాశాల నుంచి సుజాతనగర్ వరకు ర్యాలీ, అనంతరం బహిరంగ సభ ఉంటాయని తెలిపారు. రాబోవు కాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి జరిగే పోరాటాలకు, మహా సభలు విజయవంతానికి ప్రజలు విరివిగా విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బలివాడ వెంకటరావు, బి.రమణి పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బి.జగన్

యాజమాన్యం దిగివచ్చే వరకూ పోరాటం

ప్రజాశక్తి -గాజువాక : విశాఖ డెయిరీ యాజమాన్యం దిగొచ్చేవరకూ పోరాటం కొనసాగుతుందని విశాఖ కో-ఆపరేటివ్ డెయిరీ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి ఎస్.రమణ స్పష్టంచేశారు. కార్మికుల సమస్యల పరిష్కరించాలని యూనియన్ ఆధ్వర్యాన డెయిరీ వద్ద చేస్తున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు శుక్రవారం కొనసాగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశాఖ డెయిరీ యాజమాన్యం సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను బానిసత్వంగా చూస్తున్నారన్నారు. హక్కులను అడిగితే కార్మికులపై కక్ష సాధింపు, బదిలీలు వంటి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. డిమాండ్లు నెరవేర్చకుంటే సమ్మెకు వెళతామని హెచ్చరించారు. అనంతరం విశాఖ డెయిరీ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నినదించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వి.అప్పారావు, ఎన్.రాజేంద్రప్రసాద్, ఎల్ఎం.నాయుడు, జగదీష్ పాల్గొన్నారు.

మహిళలకు సమాన హక్కులు

ప్రజాశక్తి -ఉక్కునగరం : మహిళలకు అన్నింటా సమాన హక్కులు కల్పించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వై.సత్యవతి కోరారు. ఐద్వా ఉక్కునగరం కమిటీ ఆధ్వర్యాన బిఆర్.అంబేద్కర్ వర్థంతి సందర్భంగా ఇంటి పని వాళ్లు, పాఠశాలలో పనిచేసే ఆయాలతో సమావేశం నిర్వహించారు. ఐద్వా నాయకురాలు సుమలత అధ్యక్షతన జరిగిన సమావేశంలో సత్యవతి మాట్లాడుతూ, రాజ్యాంగం ప్రకారం మహిళలకు అన్నింటిలోనూ సమాన హక్కులు కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. పాలకులు దీనికి భిన్నంగా తక్కువ వేతనం ఇస్తూ ఎక్కువ పని చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రస్తుత రోజుల్లో ఇంట్లో పని చేసే వారిపై దాడులు అధికమయ్యాయన్నారు. పలుచోట్ల హత్యలు కూడా జరిగాయని, ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విమల, జోన్ కార్యదర్శి కె.వేణు, విజయలక్ష్మి అమర్నాథ్, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

సెలెస్ట్‌లో ఏర్పాటైన ఫ్యాషన్ బొటిక్

సెలెస్ట్‌లో ఫ్యాషన్ బొటిక్

ప్రజాశక్తి- గాజువాక : గాజువాక సెలెస్ట్ మాల్‌లో ఓగో ఎలగంటి ఫ్యాషన్ బొటిక్ షోరూమ్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఈ బొటిక్‌లో అందుబాటు ధరలో ఫ్యాషన్ డిజైన్స్, బొటిక్ డిజైన్ వస్త్రాలు ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. శుభకార్యాలకు ఆధునిక డిజైన్స్‌తో కూడిన అందమైన దుస్తులను సరసమైన ధరలకు, మీకు నచ్చిన వర్క్ డిజైన్స్ తయారుచేయనున్నట్లు తెలిపారు. సిల్క్, ఫ్యాన్సీ, కాటన్ చీరలు, పార్టీవేర్ దుస్తులు, కల్మకరి, పెన్ కల్మకరి చీరలు, కుర్తిస్, ఫ్యాబ్రిక్స్, డ్రెస్ మెటీరియల్స్, డిజైనర్ లెహంగాస్, ఇండో వెస్టర్న్ డ్రెస్సెస్, మగ్గం వర్క్స్, తదితరాలను ఉన్నాయని వివరించారు.

'భాస్కర్'లో బ్లూ డే వేడుకలు

ప్రజాశక్తి -గాజువాక : చట్టివానిపాలెంలోని భాస్కర్ విద్యానికేతన్ స్కూల్లో నర్సరీ నుంచి యుకెజి చిన్నారులకు బ్లూ డే సెలెబ్రేషన్స్ (నీలి రంగు వేడుకలు) శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవితంలో నీలి రంగు ప్రాముఖ్యతను పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కరరావు మాట్లాడుతూ వివరించారు. ప్రశాంతతకు, శాంతికి, సురక్షితానికి, నమ్మకానికి నీలి రంగు చిహ్నమని తెలిపారు. ఆకాశం, సముద్రం నీలి రంగులో ఉండి ప్రపంచ మానవాళికి ప్రశాంతతను అందిస్తున్నాయని చెప్పారు. వ్యాపార ప్రకటనలకు బ్లూ కలర్ వినియోగించి నమ్మకం కలిగిస్తారని, అదేవిధంగా ఇండియన్ ఆర్మీ, నేవీ ఉద్యోగులు బ్లూ కలర్ దుస్తులు ధరించి దేశ రక్షణకు నమ్మకం కలిగిస్తారని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నీలి రంగు దుస్తులు ధరించి, నీలి రంగు పండ్లు, పువ్వులు, వివిధ రకాలైన ఆకృతులను తయారు చేసి వాటి విశిష్టతను వివరించారు. బ్లూబెర్రీ, బ్లూబట్టర్ ఫ్లై, డాల్ఫిన్, గ్లోబ్, నెమలి, ఆక్టోపస్, స్టార్ ఫిష్, బ్లూ కలర్ పుష్పాలు తదితర ఆకృతులను తయారుచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వై.శైలజ, బి.హేమలత, కె.మణి, ఎస్.శిరీష, బి.సునీత విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న నమ్మి రమణ

ప్రజాశక్తి -ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్‌లో నిలిచిన టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి పనులు ప్రారంభానికి ఉక్కు ఉన్నత యాజమాన్యం చర్యలు చేపట్టాలని కోరుతూ ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల ఆధ్వర్యాన ఎల్ అండ్ డి సి వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ మాట్లాడుతూ, ఎస్‌టిఇడి, సిఇడి, క్వాలిటీ ఇన్‌స్పెక్షన్, ఐజి, సిఎంఎస్ తదితర విభాగాల్లో టెండర్ల ప్రక్రియ సకాలంలో చేయక అక్కడ పనులు నిలిచి పోయి యంత్రాలు పాడవుతున్నాయన్నారు. దీని వల్ల సుమారు ఆరు వందల మంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. యాజమాన్యం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. సమస్య పరిష్కారానికి యాజమాన్యం ముందుకు రాకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. యూనియన్ అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ, కాంట్రాక్టు కార్మికులకు మూడు నెలలుగా జీతాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని తెలిపారు. జీతాలు చెల్లింపునకు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కె.శ్రీనివాసరావు, చట్టి నర్సింగరావు, పి.మసేను, పి.నారాయణరావు, ఎన్.శశిభూషణ్, వివి.రమణ, సూర్యకుమార్, ఆడారి అప్పారావు, శ్యామ్, రమణమూర్తి, రామకృష్ణ, బండి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి

ప్రజాశక్తి -గాజువాక : ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, ప్రముఖ రచయిత బివి.పట్టాభిరామ్ అన్నారు. విశాఖపట్నానికి చెందిన వ్యక్తిత్వ వికాస శిక్షకుడు అలజంగి ఉదయ కుమార్ రచించిన 'ఎఫెక్టివ్ టీచర్స్' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఉపాధ్యాయుడూ కొత్త తరానికి చెందిన విద్యార్థులకు బోధించడానికి తమను తాము సిద్ధపరుచుకోవాలని, దీని కోసం ఉదయ కుమార్ రచించిన ఈ పుస్తకం ఉపయోగపడుతుందని తెలిపారు. ఇందులో పది మంది అత్యుత్తమమైన ఉపాధ్యాయులు తాము అనుసరిస్తున్న నూతన బోధనలను సవివరంగా తెలియ చేశారని చెప్పారు. పుస్తక రచయిత అలజంగి ఉదయకుమార్ మాట్లాడుతూ, తెలుగులో వ్యక్తిత్వ వికాసం ఒక వృత్తిగా మార్చి, వ్యక్తిత్వ వికాస గ్రంథాల రచనకు శ్రీకారం చుట్టి అనేక పుస్తకాలు రాసిన డాక్టర్ బివి.పట్టాభి రామ్ చేతుల మీదుగా ఈ పుస్తకాన్ని ఆవిష్కరించడం సముచితమన్నారు.



ఎఫెక్టివ్ టీచర్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బివి పట్టాభిరామ్

ముగిసిన 'కళా ఉత్సవ్' పోటీలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ డైట్‌లో గురువారం ఉత్సాహంగా ప్రారంభమైన 'కళా ఉత్సవ్' పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ఈ పోటీల్లో ఉమ్మడి విశాఖ జిల్లాలోని 12 ఉన్నత పాఠశాలలు, రెండు జూనియర్ కళాశాలల నుంచి 9, 10, 11, 12 తరగతులకు చెందిన 125 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గాత్రం, వాయిద్య సంగీతం, నృత్యం, నాటక రంగం, దృశ్య, సంప్రదాయ కళలపై నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను చూపారు.

గీతంలో చదరంగం పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆతిథ్యంలో భారతీయ విశ్వవిద్యాలయాల సంఘం (ఎఐయు) దక్షిణ మండల (సౌత్‌జోన్) పరిధిలోని 5 రాష్ట్రాలకు చెందిన అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల చదరంగం పోటీలను శుక్రవారం గీతం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌతమ్‌రావు మాట్లాడుతూ, ఈ చదరంగం పోటీలు మహిళలు మధ్య స్ఫూర్తిని, సమాన అవకాశాలను పెంపొందించేందుకు గొప్ప వేదిక అన్నారు. గీతం క్రీడా విభాగం డైరెక్టర్ డాక్టర్ యు.విజయకుమార్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ నుంచి 300 మంది మహిళా క్రీడాకారులు హాజరయ్యారని వెల్లడించారు. ఈ పోటీలలో విజేతలు త్వరలో జరగనున్న జాతీయ స్థాయి మహిళల చదరంగం పోటీలకు అర్హత సాధిస్తారని వివరించారు. కార్యక్రమంలో జిమ్‌సర్ ప్రొవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, గీతం విద్యార్థి విభాగం డీన్ ప్రొఫెసర్ బాలకుమార్, క్రీడా విభాగం మేనేజర్ రితేష్ సిన్హ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం తాటితూరు జెడ్‌పి హైస్కూల్‌ను శుక్రవారం మధ్యాహ్న భోజన పథకం జిల్లా సమన్వయ కర్త జెఎస్ శాస్త్రి ఆకస్మికంగా సందర్శించారు. అమలవుతున్న మెనూ గురించి విద్యార్థులనడిగి తెలుసుకున్నారు. మిడ్డే రికార్డులను, పాఠశాల ఆవరణ, వంట గదిని పరిశీలించారు. ఆహారం తీసుకునే ముందు చేతులను శుభ్రపరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు.

గొర్రెలు మృత్యువాత

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని రెడ్డిపల్లి సచివాలయం పరిధి రెల్లిపేట సమీపంలోని కొత్తకళ్లాలకు చెందిన వెంపల రామారావుకు చెందిన 80 గొర్రెల్లో 40 మృతి చెందినట్లు రెడ్డిపల్లి పశువైద్యాధికారి లక్ష్మణరావు తెలిపారు. ఉన్న 40 గొర్రెలు కూడా మెడలు వంచుతూ, నీరసంగా ఉన్నాయని పేర్కొన్నారు. నవంబర్ 30 నుంచి రోజుకు 5 నుంచి 6 గొర్రెలు మరణిస్తున్నాయని తెలిపారు. నీళ్ల నాలిక జబ్బుగా గుర్తించినట్లు పేర్కొన్నారు.

కెజిబివిని సందర్శించిన డిఇఒ

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి మూడో వార్డు పరిధి గొల్లలపాలెంలో ఉన్న కెజిబివిని జిసిడిఒ కలిషా బేగంతో కలిసి డిఇఒ ప్రేమ్‌కుమార్ శుక్రవారం సందర్శించారు. పలు రికార్డులతో పాటు స్టోర్, విద్యాలయం పరిసరాలను పరిశీలించారు. టెన్త్ విద్యార్థినులనుద్దేశించి మాట్లాడుతూ, పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠ్యాంశాల్లో సందేహాలను సంబంధిత ఉపాధ్యాయులను అడిగి ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని సూచించారు. టెన్త్ విద్యార్థినుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. 7వ తేదీన జరగనున్న మెగా పేరెంట్స్ డే ఏర్పాట్ల గురించి చర్చించారు. ప్రిన్సిపల్ గంగా కుమారి పాల్గొన్నారు.

క్లీన్ కోడ్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి -మధురవాడ : కొమ్మాదిలో క్లీన్ కోడ్ ఐటి ట్రైనింగ్ సెంటర్‌ను మాలతాంబ విద్యానికేతన్ అధినేత సునీల్ మహంతి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీల్ మహంతి మాట్లాడుతూ, విశాఖపట్నంలో ఇటువంటి ట్రైనింగ్ సెంటర్ ఆవశ్యకత ఎంతైనా అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో విశాఖపట్టణం ఐటి రంగానికి హబ్‌గా తయారవుతుందన్నారు. క్లీన్ కోడ్ సిఇఒ యశ్వంత్ మాట్లాడుతూ, విశాఖలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో సాఫ్ట్ వేర్ ఒకటన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని సాఫ్ట్‌వేర్ కోర్సులలో శిక్షణ ఇస్తూ వారికి ఉద్యోగాలలో చేరేందుకు తగిన మార్గాన్ని చూపుతామని తెలిపారు. సిఇ బాలకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవడానికి ఇటువంటి ట్రైనింగ్ సెంటర్లు దోహదపడతాయని, యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తాగునీటి బోరు ప్రారంభం

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని గుడిలోవ శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో భక్తులు సౌకర్యార్థం చందక శివ ఆధ్వర్యాన మహంతి రమాదేవి సొంత నిధులు సుమారు రూ. ఒక లక్షతో శుక్రవారం తాగునీటి బోరు ఏర్పాటు చేశారు. భక్తులకు మంచినీటి వసతి లేకపోవడంతో బోరు ఏర్పాటు చేశామని రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొణితల సంతోష్, శేఖర్, సోమనాయుడు, వెంకట్రావు, రమణ, రెడ్డి అప్పలనారాయణ పాల్గొన్నారు.

రాముునాయుడుకు ఘన నివాళి

ప్రజాశక్తి - కె.కోటపాడు : కొరువాడ మాజీ సర్పంచ్ రెడ్డి రాముునాయుడు అంత్యక్రియలు అతని స్వగ్రామమైన కొరువాడలో అశ్రు నయనాల నడుమ శుక్రవారం జరిగాయి. రాము నాయుడు పార్థివ దేహం వద్ద సర్పంచి సింగంపల్లి నారాయణమూర్తి, ఎంపిటిసి చీపురుపల్లి అచ్చిబాబు, సిపిఎం నాయకులు ఆర్.ముత్యాల నాయుడు, ఈర్లే నాయుడు బాబు, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మి, సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, జివిఎంసి 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎం.వెంకటేశ్వరరావు, ఐద్వా నాయకులు సుమిత్ర, తదితరులు నివాళ్లర్పించారు. కుటుంబీకులను పరామర్శించారు.

13,14 తేదీల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు

వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

ప్రజాశక్తి -అచ్యుతాపురం : ఎలమంచిలిలో ఈనెల 13 14 తేదీలలో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం బాలాజీ తెలిపారు. అచ్యుతాపురం ఎస్సి హాస్టల్లో శుక్రవారం మహాసభల వాల్‌పోస్టర్లను విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఎస్ఎఫ్ఐ ఉద్యమిస్తుందన్నారు. అచ్యుతాపురం ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఇజెడ్ పరిశ్రమలో స్థానిక యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలపై ఎస్ఎఫ్ఐ పోరాడి, పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ధర్మిరెడ్డి రాము, సునీల్, గణేష్ పాల్గొన్నారు.

8న ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి - పరవాడ : మండల కేంద్రం పరవాడ ఎకోనా హోటల్ ఎదురుగా ఉన్న ఆద్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 8న ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఉచిత వైద్య శిబిరంలో ఉచితంగా ఇసిజిలు, ఎక్స్‌రేలు, స్కానింగ్‌లతోపాటు రక్తపోటు, మధుమేహం, కంటి పరీక్షలు చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని శ్రీ ఆద్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్, ఆర్థోపెడిషియన్ డాక్టర్ బండారు బాలకృష్ణ తెలిపారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాజు

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : మండల కేంద్రంలో ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్డు పనులను స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుంకర లక్ష్మి, ఎంపిపి దొకారపు నాగేశ్వరిదేవి, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, ఎంపిటిసి సూరిశెట్టి రమణ, మండల పార్టీ అధ్యక్షులు గోకివాడ కోటేశ్వరరావు, మాజీ సర్పంచులు దొంకిన అప్పలనాయుడు, తమరాన దాసు, కోరుకొండ రవికుమార్, మాజీ ఎంపిటిసి గొన్నాబతుల శ్రీనివాసరావు, శనివాడ శ్రీనివాసరావు, సుంకర శ్రీనివాసరావు, పూడి రామారావు పాల్గొన్నారు.

టెండర్‌కు ఎవరొచ్చినా అడ్డుకుంటాం

67వ రోజుకు పోర్టు కార్మికుల దీక్షలు

సూర్యనారాయణకు నివాళులర్పిస్తున్న పోర్టు కార్మికులు

ప్రజాశక్తి- సీతమ్మధార : పోర్టు హాస్పిటల్ టెండర్‌కు ఎవరు వచ్చినా అడ్డుకుంటామని పోర్టు సిఐటియు నాయకులు జె.సత్యనారాయణ హెచ్చరించారు. పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పోర్టు హాస్పిటల్ వద్ద చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారం నాటికి 67వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, హాస్పిటల్ ప్రయివేటీకరణ టెండర్‌కు వచ్చిన వారిని అడ్డుకొని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రైవేటీకరణ నిర్ణయం అనైతికమన్నారు. కార్మికుల కృషితోనే హాస్పిటల్ అభివృద్ధి సాధ్యమైందని గుర్తుచేశారు. సుమారు 40 వేల మంది కార్మికుల ఆరోగ్యానికి సంబంధించిన సేవలను ప్రైవేట్ వారికి అప్పగించడం అనర్థమని తెలిపారు. విశాఖ అభివృద్ధిలో పోర్టు కీలకమని, ఏటా మున్సిపాలిటీకి సగటున రూ.65 కోట్లు పన్నులు కడుతున్న పోర్టును ప్రైవేట్‌కు ధారాదత్తం చేయడం అభివృద్ధిని అడ్డుకోవడమేనన్నారు. ఆసుపత్రి ప్రయివేటీకరణకు టెండర్లను వాయిదాలు వేస్తూ వస్తున్నారని, దీనిని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. పోర్టు యాజమాన్యం వద్ద రిజర్వ్ ఫండ్, వేల ఎకరాల భూమి ఉన్నప్పటికీ ప్రైవేటీకరణపై తీసుకున్న నిర్ణయం అన్యాయమన్నారు. ఈ విధానాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణపై ముందుకెళ్తే కార్మికులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు సిద్ధమని హెచ్చరించారు. అవసరమైతే పోర్టు చైర్మన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.సత్యనారాయణ, ఈశ్వరరావు, బి.లక్ష్మణరావు, బి.జగన్, రామలింగేశ్వరరావు, సిహెచ్.త్రినాధరావు, కెఎస్.కుమార్, శ్రీను, రాఘవులు, కె.విజయరావు, రెడ్డి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రమాదంలో మృతి చెందిన సూర్యనారాయణకు నివాళులర్పించారు.

న్యాయంపూడి, తగరంపూడి పంచాయతీలకు

జాతీయ అవార్డులు

- రూ.కోటి చొప్పున నగదు పురస్కారం
- జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ వెల్లడి
- సిబ్బంది, సర్పంచ్‌లకు అభినందన

కలెక్టర్ విజయ కృష్ణన్

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లా నుండి రెండు గ్రామ పంచాయతీలు దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ శతత్ వికాస్ పురస్కారం 2024, జాతీయ పంచాయతీ అవార్డులు సాధించినట్లు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. ఈనెల 11న న్యూఢిల్లీలో జరిగే జాతీయ గ్రామపంచాయతీ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో అవార్డులు అందజేస్తారన్నారు. జిల్లా నుండి నాలుగు గ్రామ పంచాయతీలు నక్కపల్లి మండలం దోనివాని లక్ష్మీపురం, న్యాయంపూడి గ్రామ పంచాయతీ, అనకాపల్లి మండలం నుండి తగరంపూడి, తుమ్మపాల గ్రామ పంచాయతీ రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యాయన్నారు. అందులో రెండు గ్రామ పంచాయతీలు జాతీయ పురస్కారానికి ఎంపిక అయినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తొమ్మిది అంశాలను ప్రామాణికంగా తీసుకొని అవార్డులు ప్రకటించగా, నక్కపల్లి మండలం న్యాయంపూడి గ్రామ పంచాయతీ నీటి సరఫరా విభాగంలోను, అనకాపల్లి మండలం తగరంపూడి గ్రామ పంచాయతీ పచ్చదనం, పరిశుభ్రత విభాగంలోను అవార్డులు సాధించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అవార్డు గెలుచుకున్న తగరంపూడి, న్యాయం పూడి పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం రూ.కోటి చొప్పున నగదు పురస్కారం అందిస్తుందని, ఆ నిధులతో గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించుకో వచ్చున్నారు. తుమ్మపాల, డి లక్ష్మీపురం పంచాయతీలకు సర్టిఫికెట్లు ప్రదానం ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నాలుగు గ్రామ పంచాయతీలు జాతీయ అవార్డులు సాధించగా అందులో రెండు అనకాపల్లి జిల్లా నుండే సాధించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఒకే జిల్లాలో రెండు జాతీయ గ్రామ పంచాయతీ అవార్డులు సాధించడం చాలా గొప్ప విషయమని తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి, అవార్డుల సాధనకు విశేష కృషి చేసిన జిల్లా పంచాయతీ అధికారి ఆర్. శిరీషారాణి, సిబ్బంది, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో పనిచేసి మరిన్ని అవార్డులను సాధించాలని, పథకాల అమలులో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

హోంగార్డుల సేవలు మరువలేనివి

ప్రశంసా పత్రాలు బహుమతులు అందిస్తున్న ఎస్‌పి

ప్రజాశక్తి-అనకాపల్లి :హోంగార్డుల సేవలు మరువలేనివని ఎస్‌పితుహిన్ సిన్హా అన్నారు. శుక్రవారం 62వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని అనకాపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పోలీసుశాఖ ప్రతిష్ట పెంచేలా, ప్రజలకు మెరుగైన సేవలు అందించుట కొరకు సమిష్టిగా కలిసి పనిచేద్దామన్నారు. .పోలీసు శాఖలో హోంగార్డ్స్ సేవలు క్రియాశీలకం అన్నారు. హోంగార్డ్స్ ఆర్గనైజేషన్ పోలీసు శాఖకు వెన్నెముకవలే నిలచి విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తుందని, ప్రస్తుతము అనకాపల్లి జిల్లా నందు 678 మంది విధులను నిర్వహిస్తున్నారన్నారు.ప్రతిభ కనబర్చిన హోంగార్డులకు, నీట్ టర్నవుట్, పరేడ్ నిర్వహణలో ప్రతిభ కనబర్చిన హోంగార్డులకు జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలు , బహుమతులను ప్రదానం చేసారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పిలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహనరావు, ఎస్‌బి డిఎస్‌పి బి.అప్పారావు, మహిళా పోలీస్‌స్టేషన్ డిఎస్‌పి ఈ.శ్రీనివాసులు, ఎఆర్ డిఎస్‌పి పి.నాగేశ్వరరావు, ఆర్‌ఐ.లు ఎల్.మన్మధరావు, సిహెచ్.సంజీవరావు, జిల్లాలోని హోంగార్డులు, ఎఆర్ పోలీసులు పాల్గొన్నారు.

పంచగ్రామాల్లో ఇళ్ల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-పెందుర్తి : పంచగ్రామాల్లో ఇళ్ల సమస్యలను పరిష్కరించాలని విశాఖ వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబును తెలుగుదేశం పార్టీ జిల్లా అధికారి ప్రతినిధి వై.జగదీష్ కలిసి కోరారు. సింహాచలం దేవస్థానంతో ముడిపెట్టిన ఈ సమస్య వల్ల 26 సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. తక్షణమే పరిష్కారం చూపాలని కోరారు.

ముఖ్యమంత్రిని కలిసిన ప్రగడ

అచ్యుతాపురం : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును శుక్రవారం విశాఖ విమానాశ్రయంలో రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు.

అయ్యన్న పాఠశాలకు జాతీయ అవార్డు

జాతీయ అవార్డు స్వీకరిస్తున్న అయన్న పాఠశాల డైరెక్టర్ ఖాసిం

ప్రజాశక్తి- కె.కోటపాడు : స్థానిక అయ్యన్న ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు మరో ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు దక్కింది. హైదరాబాద్‌కు చెందిన బ్రెయిన్ ఫీడ్ సంస్థ ఐటి టెక్ ట్రైల్ బ్లేజర్ అవార్డు-2024ను శుక్రవారం హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్, రతన్ టాటా కాన్ఫరెన్స్ హాల్‌లో బ్రెయిన్ ఫీడ్ సంస్థ సిఇఒ జె.వీరబ్రహ్మం, టీచర్స్ ఎమ్మెల్సీ ఎంవి.రామచంద్రారెడ్డి, అపుస్మా చీఫ్ మెంటార్ ఎ.కృష్ణారెడ్డి చేతులమీదుగా అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టరు ఖాసీం, డైరెక్టర్ నూర్జహాన్ అందుకున్నారు. రాష్ట్రంలో 25 స్కూల్స్‌ను ఉత్తమ పాఠశాలలుగా బ్రెయిన్ ఫీడ్ సంస్థ గుర్తించి అవార్డులు ప్రకటించింది. వాటిలో విద్యారంగంలో ఉత్తమ ప్రభావవంతమైన స్కూల్‌గా, వినూత్నమైన, ప్రయోగాత్మకమైన సృజనాత్మక విద్యాపద్ధతులను అవలంబిస్తున్న సంస్థగా, మెరుగైన మౌలిక వసతులు కలిగిన స్కూల్‌గా అయ్యన్న ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను బ్రెయిన్ ఫీడ్ సంస్థ గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందచేశారు. తమ స్కూల్‌కు జాతీయ స్థాయి అవార్డు రావడంపై ప్రిన్సిపాల్ సుమతి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

రూ.30 కోట్ల ఉపాధి నిధులు మంజూరు

ప్రజాశక్తి - రావికమతం: రావికమతం మండలానికి రూ.30 కోట్ల ఉపాధి హామీ నిధులు మంజూరయ్యాయని అనకాపల్లి క్లస్టర్ ఎపిడి మణికుమార్ తెలిపారు. విలేకరులతో మాట్లాడుతూ 2025 -26 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన రూ.30 కోట్లు నిధుల తో 6 లక్షల 2 వేలు పని దినాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. మండలంలో 28 గ్రామపంచాయతీలో అగ్రి ఆలైడ్ వర్కులకు ప్రాధాన్యత కల్పిస్తూ గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధుల సమన్వయంతో పనులను గుర్తించి, అంచనా ప్రతిపాదనలకు మండల ఆమోదం పొందిన తర్వాత జిల్లా ఆమోదానికి నివేదిస్తామన్నారు..ఈ ప్రక్రియ ఈ నెల 25 లోగా పూర్తి చేయాలని ప్రణాళిక సిద్ధం చేశామన్నారు . ఏది ఏమైనా ప్రతి జాబు కార్డుకు 100 రోజులు పని, ప్రతిరోజు వేతన కూలి రూ.300 వచ్చేలా చర్యలు చేపడతామన్నారు. మండలానికి కేటాయించిన రూ.30 కోట్ల నిధులు ఖర్చు చేసినట్లయితే మండలానికి అత్యధికంగా మెటీరియల్ నిధులు కూడా మంజూరు అవుతాయన్నారు. వాటితో గ్రామాలలో సిసి రోడ్లు, సిసి డ్రైన్లు, కల్వర్టులు, మొదలగు సిమ్మెంటు పనులు అన్నీ చేసుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకన్నబాబు, ఎపిఒ కాశి ఉన్నారు.

పెన్షనర్లు లైవ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

ఎస్‌టిఒ మూర్తి

ప్రజాశక్తి -చోడవరం :చోడవరం సబ్ ట్రెజరీ పరిధిలోని ప్రభుత్వ పింఛనుదారులంతా, తమ లైవ్ సర్టిఫికెట్లను వచ్చే ఏడాది జనవరి 1 నుంచి ఫిబ్రవరి నెలాఖరులోగా సబ్ ట్రెజరీలో గాని ఆన్‌లైన్‌లోగానీ సమర్పించాలని చోడవరం ఎస్‌టిఒ అధికారి ఎబిఎస్ఎస్ఎన్ మూర్తి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు లైవ్ సర్టిఫికెట్లు సమర్పించే తేదీలు మారినందున పింఛనుదారులంతా ఈ విషయాన్ని గమనించి సహకరించాలని సూచించారు.

ఫార్మా మృతుని కుటుంబానికి
రూ.కోటి పరిహారం చెల్లించాలి

మృతుడు కృష్ణచైతన్య

ప్రజాశక్తి -అచ్యుతాపురం : ఎస్‌వి ఫార్మా పరిశ్రమలో ప్రమాదవశాత్తు గాయపడి వైద్యసేవలు పొందుతూ శుక్రవారం మృతి చెందిన నడిమిట్టి కృష్ణ చైతన్య కుటుంబానికి రూ.కోటి పరిహారం చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ రాము డిమాండ్ చేశారు. గతనెల 28న పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో తీవ్రగాయాలైన కృష్ణచైతన్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆరోగ్యం విషమించడంతో మృత్యువాత పడ్డారు.ఫ్యాక్టరీ యాజమాన్యం, ప్రభుత్వం, అధికారులు స్పందించి, బాధిత కుటుంబానికి రూ.కోటి పరిహారం చెల్లించి న్యాయం చేయాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించాలని కోరారు.

మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి

విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎంఇఒ సింహాచలం

ప్రజాశక్తి -చోడవరం : పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఎంఇఒ సింహాచలం అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఏడాది పదవ తరగతి పరీక్షల్లో ఈ స్కూల్ విద్యార్థులు మండలంలో అత్యధిక మార్కులు సాధించి ముందు వరుసలో నిలిచారన్నారు. ఇక్కడ నుండి నలుగురు విద్యార్థినులు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారన్నారు. ఈ ఏడాది కూడా అంతకుమించి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. అనంతరం వసతులు, వంటగది, సరుకులు పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో కెఎం నాయుడు, ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

ఘనంగా షాపింగ్ మాల్ వార్షికోత్సవం

ఎంవిఆర్ కు స్వాగతం పలుకుతున్న షాపింగ్‌మాల్ ప్రతినిధులు

ప్రజాశక్తి- అనకాపల్లి : స్థానిక మెయిన్ రోడ్డు, ఎంఎస్ రావు డ్రీమ్స్ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు కుటుంబ సమేతంగా, పాల్గొన్నారు, షాపింగ్‌మాల్ సిబ్బంది ఎంవిఆర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వినియోగదారులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఎంవిఆర్‌ను ఎంఎస్.రావు డ్రీమ్స్ అధినేత, చిన్ని, దుస్సాలువతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంవిఆర్ తనయులు రాజేష్, సతీష్, కుటుంబసభ్యులు, ఎంవిఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా ర్యాలీ

ప్రజాశక్తి- చింతూరు : మండలంలోని ఏడుగురాళ్లపల్లి చుట్టుపక్క గ్రామాల్లో అల్లూరి ఆదివాసి యువజన సంఘం, గిరిజన అభ్యుదయ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు అంటించి, ర్యాలీ నిర్వహించారు. ఈనెల 2 నుంచి 8వ తేదీ వరకు మావోయిస్టులు పిఎల్‌జిఎ వారోత్సవాలను జరుపుకుంటున్న నేపథ్యంలో వారికి వ్యతిరేకంగా ఆందోళన చేశారు.

విద్యుత్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది
సమస్యలను పరిష్కరించాలి

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అనకాపల్లి : సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) డివిజన్ సెక్రెటరీ పి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం అనకాపల్లి డివిజన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం స్థానిక సిఐటియు ఆఫీసులో జరిగింది. ఈసందర్భంగా మాట్లాడుతూ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎరియర్స్ చెల్లించకపోవడం సరికాదన్నారు. రెగ్యులర్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డిఎలు ఇవ్వాలని, నూతనంగా ఏర్పడిన అనకాపల్లి జిల్లాకు పూర్తిస్థాయి సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. వన్ ఇండస్ట్రీ వన్ సర్వీస్ రెగ్యులేషన్ ఉండాలని డిమాండ్ చేశారు. జెఎల్ఎం గ్రేడ్-2లను విద్యుత్ సంస్థ ఉద్యోగులుగా భావించి హక్కులు కల్పించాలన్నారు. సమావేశంలో డివిజన్ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎస్ డి అప్పారావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా విద్యుత్ సంస్థనే నమ్ముకుని పనిచేస్తున్న మీటర్ రీడర్ వర్కర్లు స్మార్ట్ మీటర్లు ఏర్పాటుతో ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు, వారికి ఉద్యోగ భద్రత కల్పించి ప్రత్యామ్నాయ ఉపాధి చూపించాలని కోరారు. రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు రాబోయే రోజుల్లో విద్యుత్ సంస్థల పరిరక్షణకు, కాంట్రాక్టు కార్మికులు, విద్యుత్ ఉద్యోగులు, జెఎల్ఎం గ్రేడ్-2 కలిసి విద్యుత్ రంగం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారానికి ట్రేడ్ యూనియన్ పోరాట కమిటీ ఆధ్వర్యాన జనవరి నెలలో సదస్సు ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో ఉపాధ్యక్షులు కె. జయరాజు కోశాధికారి సి హెచ్. బుజ్జిబాబు మాట్లాడారు..

మామిడి తోటలకు పంటల బీమాపై అవగాహన

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా ఉద్యానశాఖ అధికారి ప్రభాకర్

ప్రజాశక్తి- సబ్బవరం : ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అనకాపల్లి జిల్లా ఉద్యానశాఖ అధికారి జి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని స్థానిక జాగృతి కార్యాలయంలో మండల అమృతఫల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో మామిడి తోటల పంటల బీమా పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంబంధిత వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారంతో వాతావరణంలో వచ్చే ప్రతికూల మార్పులతో పంట నష్టం వలన కలిగితే, ఆర్థిక నష్టాల నుంచి రైతులను ఆదుకుంటుదన్నారు. ఈ పథకానికి రబీ సీజన్‌లో 2024-25 సంవత్సరానికి జిల్లాలో మామిడి పంటలకు కూడా పంటబీమా అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో 15 జిల్లాల్లో అమలవుతున్న ఈ పథకంలో చేరేందుకు ఈ నెల 15లోగా పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. మామిడి రైతులకు ఎకరాకు కనిష్టంగా రూ.33 వేల నుంచి గరిష్టంగా రూ. 45 వేల పరిహారం పొందవచ్చునన్నారు. దీనికి ప్రీమియంగా ఒక ఎకరాకు రూ.1650 నుంచి రూ. 2500 చెల్లించాలన్నారు, బీమా పొందేందుకు దగ్గరలో ఉన్న బ్యాంకులు గానీ, కామన్ సర్వీస్ సెంటర్స్ బీమా కంపెనీ నియమించిన ఏజేంసిల నుండి నేరుగా పిఎంఎఫ్‌బివై మొబైల్ యాప్ ద్వారా పొందవచ్చునన్నారు. దీనికోసం బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డ్, భూమి పాస్ బుక్ జిరాక్స్, పంట వేసిన ధ్రువీకరణ పత్రం ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఒ కిరణ్మయి, అమృత ఎఫ్‌పిసి సిఇఒ కెఎల్ఎం మౌనిక, జిల్లా కోఆర్డినేటర్ వెంకటగణేష్, ప్రతినిధి మోహన్, జాగృతి రైతుఉత్పత్తిదారుల కంపెనీ సిఇఒలు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచార నిందితునికి 25 ఏళ్ల జైలు

రూ.1.25 లక్షల జరిమానా : విశాఖ జిల్లా పోక్సో కోర్టు తీర్పు : ఎస్‌పి తుహిన్ సిన్హా

ప్రజాశక్తి- సబ్బవరం/అనకాపల్లి : బాలికపై పలుమార్లు అత్యాచారం పాల్పడిన కేసులో నిందితుడికి 25 ఏళ్ల జైలుశిక్ష, రూ.1.25లక్షల జరిమానా విధిస్తూ విశాఖపట్నం పోక్సో కోర్టు న్యాయమూర్తి తీర్పునిచ్చారని జిల్లా ఎస్‌పి తుహిన్ సిన్హా తెలిపారు. వివరాలివి.

2022 జులై 7న మండల కేంద్రం సబ్బవరం సాయినగర్ కాలనీకి చెందిన బాలికను అదేప్రాంతానికి చెందిన నిందితుడు తాంబరి త్రినాథ్ పలుమార్లు అత్యాచారం చేశాడు. బాలిక తండ్రి చనిపోవడంతో ఆమె తల్లిని రెండో వివాహం చేసుకున్న నిందితుడు పలుమార్లు బాధితురాలిపై అత్యాచారం చేశాడు. దీనిపై వాళ్ల అమ్మకు చెబితే చంపేస్తానని బాలికను బెదిరించడంతో నిందితుడికి భయపడి చెప్పలేదు. సెలవులకు వాళ్ల పెద్దమ్మ ఇంటికి వెళ్లినప్పుడు, ఇంటికి రమ్మని చెప్పడానికి వాళ్ల అమ్మ ఫోన్ చేయడంతో అప్పుడు ఆ అమ్మాయి ఒక లెటర్ రాసి పెద్దమ్మ ఇంట్లో పెట్టింది.దాన్ని చూసిన బాధితురాలి పెద్దమ్మ ఆడగగా అప్పుడు జరిగిన విషయాన్ని వాళ్లకు చెప్పింది. అప్పుడు బాధితురాలు వాళ్లతో పాటు పోలీసుల్ని ఆశ్రయించగా, జూలై 7న పోక్సో కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు తగిన ఆధారాల్ని కోర్టు ముందుంచారు. దీంతో నేరం రుజువు కావడంతో నిందితుడు తాంబరి త్రినాథ్ కు 25 ఏళ్ల కారాగార శిక్షతో పాటు రూ.1,25,000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పుచెప్పారు. ప్రభుత్వం తరఫున బాధిత కుటుంబానికి రూ. నాలుగు లక్షల పరిహారం ఇవ్వాలని పోక్సో కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.ఆనంది తీర్పు ఇచ్చారు...జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహిళలు, బాలికలపై జరిగిన నేరాలకు ప్రాధాన్యతనిచ్చి, కేసును త్వరితగతిన దర్యాప్తు పూర్తిచేసి, కోర్టులో నేరాభియోగపత్రం సమర్పించి, కోర్టులో విచారణ త్వరగా వచ్చే విధంగా జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యల తీసుకోవడం జరిగిందన్నారు.

ఈ కేసు దర్యాప్తు అధికారులైన సబ్బవరం సిఐ.చంద్రశేఖర్, దర్యాప్తు అధికారి మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్‌పి మళ్ల మహేశ్వరరావు, వాదనలు వినిపించిన స్పెషల్ పి.పి.పోక్సో కోర్టు, మహిళా పోలీస్ స్టేషన్ పోలీస్ సిబ్బంది, కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బంది సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరిచి, నిందితులకు శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులను జిల్లా ఎస్‌పి తుహిన్‌సిన్హా అభినందించారు.

పురుష ఆరోగ్య కార్యకర్తలకు
ఉద్యోగ భద్రత కల్పించాలి : సిఐటియు

ప్రజాశక్తి -అనకాపల్లి : వైద్య ఆరోగ్యశాఖలో పురుష ఆరోగ్య కార్యకర్తలను తొలగించకుండా ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు ఆర్ శంకరరావు, జి కోటేశ్వరరావు, వివి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా నియమితులై, దాదాపు 1500 వందల మేల్ హెల్త్ అసిస్టెంట్లు కాన్ట్రాక్ట్‌గా పనిచేస్తున్నారన్నారు. ఏనాటికైనా రెగ్యులర్ అవుతామన్న ఆశతో అరకొర వేతనాలతో, అవి కూడా సకాలంలో రాకపోయినా ఇంతకాలం ఉద్యోగాలు చేస్తున్న వీరిని ఇటీవల తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు మగ ఆరోగ్య కార్యకర్తలను తొలగించాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. దీంతో 20ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నవారి కుటుంబాలు రోడ్డున పడవతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోవిడ్ సమయంలో ఉన్నత సేవలు అందించిన వీరిని తొలగించకుండా ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖామంత్రి, వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. హైకోర్టు తీర్పు ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో అర్హత కలిగిన వారినందర్నీ పర్మినెంట్ చేశారని, మిగిలిన వారిని విధులలో కొనసాగిస్తున్నారని, దీనికి భిన్నంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విధుల్లోంచి తొలగింపు చేయాలని డైరెక్టర్ ఆఫ్ ఫ్యామిలీ హెల్త్ నుంచి 10696 ఉత్తర్వులు ఇవ్వడం సరికాదన్నారు.

బాల కార్మికులపై సమీక్ష

ప్రజాశక్తి-సీతమ్మధార : బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో జిల్లా కార్మిక శాఖ అధికారులు ప్రణాళికా యుతంగా చేపడుతున్న చర్యలపై ఆరా తీసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎపిఎస్‌సిపిసిఆర్)సభ్యులు గొండు సీతారాం, ఆదిలక్ష్మి త్రిపర్ణులు శుక్రవారం అక్కయ్యపాలెంలోని కార్మిక శాఖ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. డిప్యూటీ లేబర్ కమిషనర్ ఎం.సునీత, అసిస్టెంట్ లేబర్ కమిషనర్లు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్న ఈ సమావేశంలో సీతారాం, ఆదిలక్ష్మి గత రెండేళ్లలో జిల్లాలో, నగరంలో పట్టుబడ్డ బాల కార్మికులపై ఆరా తీశారు. ఏయే రంగానికి సంబంధించిన వారో రికార్డులు పరిశీలించారు. షాపులు, నిర్మాణ రంగం, హోటళ్లు, ఇటుక బట్టీలు, ఇంటి పనులు, కార్ఖానాలు, ఇతర రంగాల వారు ఎంతమంది, ఎక్కడెక్కడ పట్టుబడ్డారో అడిగి తెలుసుకున్నారు. ప్రోత్సహించిన యజమానులపై నమోదు చేసిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాల కార్మికులను ప్రోత్సహిస్తున్న వారికి పడిన శిక్షలు, అసలు శిక్షలు లేకుండా తప్పించుకుంటున్న వారిపై ఆరాతీవారు. పట్టుబడ్డ పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు ప్రవేశపెడుతున్నారా అని ప్రశించారు.

పేరెంట్స్ మీటింగ్ ఏర్పాట్లు పరిశీలన

ఏర్పాట్లుపై ఆరా తీస్తున్న జిల్లా మొబులైజేషన్ అధికారి శకుంతల

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : దిబ్బిడి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 7న మెగా పేరెంట్ టీచర్ సమావేశ ఏర్పాట్లను జిల్లా మొబలైజేషన్ అధికారి శకుంతల శుక్రవారం పరిశీలించారు. పిల్లలు స్వయంగా తయారు చేసిన ఆహ్వాన పత్రాలను పరిశీలించారు. హెచ్ఎం సత్యారావు, ఉపాధ్యాయులతో కలిసి సంకల్ప పోస్టర్ ఆవిష్కరించారు.

యలమంచిలి : మండలంలోని పలు పాఠశాలల్లో శనివారం జరిగే మెగా పేరెంట్, టీచర్స్ మీటింగ్ సన్నాహాలు పూర్తి చేసినట్లు ఆయా పాఠశాలల హెచ్ఎంలు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలలకు ఆహ్వానిస్తూ తయారు చేసిన ఆకర్షణీయమైన ఆహ్వానాలను జంపపాలెం, కొత్తపేట హైస్కూల్స్ హెచ్ఎంలు బొడ్డేడ సత్యనారాయణ, యల్లపు వి.రమణ ప్రదర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

రెవెన్యూ సదస్సులు ప్రారంభం

కైలాసపట్నంలో హాజరైన అధికారులు

భూ సంబంధిత సమస్యలపై విశాఖ, అనకాపల్లి జిల్లాలోని పలుచోట్ల శుక్రవారం రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయి. పలువురి నుంచి వినతులను అధికారులు స్వీకరించారు.

ప్రజాశక్తి- నక్కపల్లి:భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహసిల్దార్ నరసింహమూర్తి అన్నారు. మండలంలోని శుక్రవారం మొదటి రోజు చిన రామభద్రపురం, దేవవరం సచివాలయంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన రెవెన్యూ పరమైన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిటి అన్నాజీరావు, రెవెన్యూ అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కోటవరట్ల:మండలంలోని కైలాసపట్నంలో గ్రామ రెవెన్యూ సదస్సులో తహసిల్దార్ తిరుమల బాబు పాల్గొన్నారు. 19 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు మ్యూటేషన్ సమస్యలు 12 వరకు అందగా ఆక్రమణకు సంబంధించి ఒక ఫిర్యాదు అందినట్లు వెల్లడించారు. భూ సర్వే కు సంబంధించిన 6 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. 45 రోజులలో సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ శ్రీనివాస్, ఆర్ఐ ఊర్ధవరావు, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల షెడ్యూల్‌ను తహసిల్దారు తిరుమల బాబు తెలియజేశారు. ఈనెల 10న పీకే పల్లి, 11న చిన్న బొడ్డేపల్లి, 12న పాములవాక, 13న కొడవటిపూడి ,వెంకటాపురం, 17న బోడపాలెం, 18న టీ జగ్గంపేట, 19న చౌడవాడ, 20న గొట్టు వాడ, 21 పందూరు, 24న రామన్నపాలెం, 25న రాజుపేట, 26న అన్నవరం, 28న బికే పల్లి, ఆర్‌సి పాలెం, 31న జల్లూరు, జనవరి 2న తంగేడు, 3న సుంకాపూరు, 4న ఎండపల్లి, 5న కోటవురట్ల, కె.బి అగ్రహారం, 6న లింగాపురంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు.

గొలుగొండ:గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ పి.శ్రీనివాసరావు అన్నారు. జనవరి 8వ తేదీ వరకు రెవిన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరుగుతాయన్నారు. భూ సమస్యలపై దరఖాస్తులు ఇచ్చుకోవాలన్నారు.

రావికమతం:మండలంలో తట్టబంద గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.9 ఫిర్యాదులు అందినట్లు రెవెన్యూ సిబ్బంది తెలిపారు. తట్టబంధ సర్పంచ్ గోకవాడ రమణ అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సుకు తహసిల్దార్ బి వెంకటరమణ హాజరయ్యారు. ఈనెల7న తోటకూర పాలెం, 11న గుడ్డిప, 12న గొంప, 13న చీమలపాడు, 16న చలి సింగం, 17న జెడ్ బెన్నవరం, 18న కొత్తకోట, 19న దొండపూడి, 20న మర్రి వలస, మత్సవానిపాలెం, 21న జెడ్ కొత్తపట్నం, ధర్మవరం. 23న పొన్నవోలు ,24న జి చీడిపల్లి, 26న గుడివాడ, 27న మేడివాడ, 28న కానాడ, కోట్నాబెల్లి, 30న చినపాచీల, మత్స్య పురం ,31న గర్నికం, పెదపాచిల, జనవరి 3న రావికమతం , కొమ్మలపాడు, జనవరి 4న కేబీపీ అగ్రహారం, కొమిర , జనవరి 6న కవగుంట, బుడ్డి బంద, 7న బాదనపాడు ,8న టి అర్జాపురం 9 న మరపాక గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసిల్దార్ వెంకటరమణ తెలిపారు.

ఎస్.రాయవరం::భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు జె రమేష్ బాబు తెలిపారు. ఉదయం లింగరాజుపాలెం గ్రామంలో సచివాలయం వద్ద రెవెన్యూ సదస్సును ఆయన ప్రారంభించారు. రెవెన్యూ సదస్సును మండల ప్రత్యేకాధికారి, ఎపిఓబి స్పెషల్ డిప్యూటి కలెక్టర్ మనోరమ సందర్శించారు. అర్జీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సదస్సులో నక్కపల్లి సబ్ రిజిస్ట్రార్ చెన్నా నర్సింహమూర్తి, మండల సర్వేయర్ మూర్తి, ఆర్ఐ మణికంఠ, వీఆర్వోలు రాము, నూకరాజు పాల్గొన్నారు.

సీతమ్మధార : జివిఎంసి 24వ వార్డు పరిధి రేసాపువానిపాలెంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు హాజరై ప్రజలు భూసంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ సదస్సులో 13 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ రమేష్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ త్రినాథ్, ఆర్ఐ ప్రేమలత పాల్గొన్నారు.

పద్మనాభం : మండలంలోని రెడ్డిపల్లి గ్రామ సచివాలయం ప్రాంగణంలో తహశీల్దార్ ఆనందరావు ఆధ్వర్యాన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రెవెన్యూ సదస్సు మండల ప్రత్యేక అధికారి సుధాసాగర్ మాట్లాడుతూ, భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఆదిబాబు, మండల వైస్ ఎంపిపి రాజేశ్వరి పాల్గొన్నారు.

ఆనందపురం : మండలంలోని గొట్టిపల్లిలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భీమిలి ఆర్‌డిఒ సంగీత్ మాధుర్, తహశీల్దార్ శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ, ఈ రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి 45 రోజుల్లో పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో 15 మంది వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే (డిఐఒఎస్) కొండలరావు, డిప్యూటీ తహశీల్దార్ చేతన్‌కుమార్, ఆర్ఐ రీటా, ఎస్ఐ సంతోష్, విఆర్ఒ సుమలత, మాజీ సర్పంచ్ కోరాడ నాయుడుబాబు, నాయకులు కోరాడ తమ్ముNాయుడు, బంటుపల్లి బంగారు నాయుడు, డీపీ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురంలో మాట్లాడుతున్న అధికారి

భీమునిపట్నం : స్థానిక ఎండిఒ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ పైలా రామారావు ఆధ్వర్యాన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. పలు సమస్యలపై 9 వినతులు అందాయి. డిప్యూటీ తహశీల్దార్ ఎస్.శ్రీనుబాబు, ఎండోమెంట్ అధికారులు బి.మురళీ మోహన్, ఎస్ శ్రీనివాసరావు, ఆర్ఐ మల్లేశ్వరరావు, సర్వేయర్ ఎంవి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

దేవరాపల్లి : భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి మంజులావాణి అన్నారు. శుక్రవారం రైవాడ పంచాయితీ బేతపూడి రైతు భరోసా కేంద్రం వద్ద సర్పంచ్ చల్లా లక్ష్మీనాయుడు అధ్యక్షతన రెవెన్యూ సదస్సులో ఎంపిపి చింతల బుల్లి లక్ష్మి, తహశీల్దార్ పి.లక్ష్మీదేవి, అనకాపల్లి పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు చల్లా నానాజీ, మాజీ సర్పంచ్ చల్లా తాతయ్యలు, మండల సర్వేయర్ గోవిందరాజులు, వీఆర్వోలు నాగేశ్వరరావు దేవుడమ్మ పాల్గొన్నారు.

కె..కోటపాడు : మండలంలోని చౌడువాడ గ్రామంలో శుక్రవారం తొలి రెవెన్యూ సదస్సుగ్రామ సర్పంచ్ దాడి ఎరుకునాయుడు అధ్యక్షతన జరిగింది. వివిధ భూ సమస్యలపై 8 అర్జీలను స్వీకరించారు. తహశీల్దార్ పి.భాగ్యవతి, మండల ప్రత్యేక అధికారి పూర్ణిమ దేవి, వైస్ ఎంపిపి రొంగలి సూర్యనారాయణ, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, మండల సర్వేయర్ రామచంద్రమూర్తి, విఆర్ఒలు పూడి సురేష్ శేషగిరి అనంత్, గౌరీ శంకర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గ్రామస్తులు

శ్మశాన వాటికకు మార్గం ఏర్పాటు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని పప్పుశెట్టి పాలెం పంచాయితీ శివారు గ్రామం జానకిరాంపురంలో శ్మశాన వాటికకు రెవెన్యూ అధికారులు మార్గంను ఏర్పాటు చేశారు. గత వారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందించిన ఫిర్యాదుతో తహశీల్దార్ శ్రీనివాసరావు నేరుగా వచ్చి పరిశీలించి అనువైన మార్గం ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ సిబ్బందికి ఆదేశించారు. దీంతో గ్రామస్తులంతా సంయుక్తంగా ముందుకు వచ్చి ఈ మార్గం కావాలని కోరడంతో రైతులను ఒప్పించి తహశీల్దార్ మార్గం ఏర్పాటుకు సుగమం చేశారు. దీంతో గత 60 ఏళ్లుగా ఉన్న సమస్యకు పరిష్కారం దొరికింది. గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఈ మార్గంకు ఆటంకం ఏర్పడుతుండడంతో రెవిన్యూ అధికారులు ఒప్పించారు. దీంతో శ్మశాన వాటిక వాటిక వరకు మార్గం రెండు రోజుల్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ రాయపురెడ్డి భగవానులు, రైతులు మాకిరెడ్డి పట్టాలు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి -రావికమతం: దివ్యాంగులకు సేవ చేసే అదృష్టం కలిగినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి బండారు రాజారావు తెలిపారు. తన కుటుంబ సభ్యుల జన్మదినం సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు 50 దుప్పట్లు, పులిహోర, బిస్కెట్లను సహిత కోఆర్డినేటర్ శకుంతల, ఎంపీడీవో వెంకన్నబాబు, మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ, చోడవరం నియోజకవర్గం వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గంజి శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకన్న బాబు మాట్లాడుతూ, దివ్యాంగ పిల్లల పట్ల ప్రేమ, ఆప్యాయత చూపించాలన్నారు. దివ్యాంగులు వ్యాపార రాజకీయ, రంగాలలో కూడా ఎంతోమంది రాణిస్తున్నారని కొనియాడారు. జిల్లా సహిత విద్యా సమన్వయకర్త శకుంతల, మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీలు మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం అందించే సదుపాయాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గ వికలాంగుల హక్కుల సాధన పోరాట సమితి అధ్యక్షులు, రావికమతం మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసు, మేడివాడ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు రామారావు, ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, జగన్నాథ నాయుడు, సరోజినీ పాల్గొన్నారు.

దుప్పట్లు ఇస్తున్న కో ఆర్డినేటర్, ఎంపిడిఇ

డాగ్‌స్క్వాడ్ తనిఖీలు

ప్రజాశక్తి-గొలుగొండ:జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్.రేవతమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం గొలుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానితులను ప్రశ్నించి విడిచి పెట్టారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ ఎస్సై రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

మాడుగులను అభివృద్ధి చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి- మాడుగుల:నియోజకవర్గ కేంద్ర బిందువైన మాడుగులను అబివృద్ధి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం అయన ఓ ప్రకటన విడుదల చేసారు. పేరుకు మాత్రం నియోజకవర్గం కేంద్రమని చెప్పుకోవడం తప్ప మాడుగుల అభివృద్ధిని పాలకులు పట్టించుకోలేదన్నారు. గతంలో కస్తూరిభా పాఠశాల ఇక్కడ మంజూరయితే స్తలం లేదనే నెపంతో సాగరం గ్రామానికి తరలించారని, మోడల్ స్కూల్ వేరే ప్రాంతానికి వెళ్లి పోయిందని తెలిపారు. డిగ్రీ కళాశాలకు నేటికీ సరియైన స్థలం కేటాయించలేని దయనీయస్థితిలో అధికారులు, నాయకులు ఉన్నారని తెలిపారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ మంజూరయితే స్థలం కేటాయింపు చేయలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. ఇందుకు ప్రదానంగా మాడుగు మండల కేంద్రంలోని ప్రభుత్వ, దేవదాయ, సీలింగ్ భూములన్ని బడాబాబుల చేతుల్లో చిక్కుకోవడమే కారణమన్నారు.మాడుగుల మండల కేంద్రాన్ని అన్ని విదాలుగా అబివృద్ధి చేయాలని వెంకన్న డిమాండ్ చేసారు.

లేగదూడల ప్రదర్శన

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని పాతమల్లంపేట పంచాయతీలో ద్వారకానగర్ గ్రామంలో శుక్రవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన కార్యక్రమం జరిగింది. పాడి పశువులపై ఏడిఏ రాంబాబు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు గెడ్డం ఆనంద, గొలుగొండ సర్పంచ్ కసిపల్లి బుజ్జి, పశు వైద్యాధికారి రమేష్, రాయపురెడ్డి జమీలు అన్నంరెడ్డి నాయుడు, పెట్ల రామకృష్ణ రైతులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న ప్రిన్సిపల్

శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి

ప్రజాశక్తి -కొత్తకోట:ప్రభుత్వ జూనియర్ కళాశాల లలో చదువుకునే విద్యార్థులందరూ శతశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రభుత్వం చేపట్టిన సంకల్ప్ 25 కార్యక్రమాన్ని కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ సత్యవతి తెలిపారు. ఈనెల 1వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. విద్యలో వెనుకబడిన విద్యార్థుల కోసం ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా ప్రత్యేక తరగతులు నిర్వహించి మార్చిలో జరిగే ఇంటర్ పరీక్షలకు వీరిని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేందుకు శిక్షణ ఇస్తామన్నారు. ప్రతిరోజు సాయంత్రం 4గంటల నుంచి 5 గంటలవరకు విద్యార్థు లను గ్రూపులుగా విభజించి ప్రత్యేక బోధన అందిస్తామన్నారు. ఇందుకోసం..కళాశాలలో పలువురు అధ్యాపకులను కేర్ టేకర లుగా బాధ్యతలు అప్పగిస్తామని ఆమె తెలిపారు. విద్యార్థులకు సులభమయ్యే రీతిలో అర్థమయ్యేందుకు ఇంటర్ బోర్డు నెట్ లో క్వశ్చన్ బ్యాంకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.. వీటిని డౌన్లోడ్ చేసి వెనుకబడిన విద్యా ర్థులకు ఇచ్చి చదివిస్తామన్నారు. కళా శాలలో నిర్వహించే ఈ ప్రత్యేక తరగుతు లకు వచ్చే విద్యార్థులకు తల్లితండ్రులు సహకరించాలని ప్రిన్సిపాల్ సత్యవతి కోరారు.

హైస్కూల్‌కు కంప్యూటర్ టేబుళ్లు వితరణ

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం కొత్తకోట పియస్ఆర్ఎం జిల్లా ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు రూ.15 వేల విలువైన కంప్యూటర్ బల్లలు శుక్రవారం అందజేశారు. ఈ పాఠశాల లో 2001-02 ఏడాదిలో పదవ తరగతి చదివిన ఈ విద్యార్థులు అంతా కలిసి రూ 15 వేల విలువగల కంప్యూటర్ బల్లలను సమకూర్చారు. ఈ బల్లలను ఇంచార్జి హెచ్ ఎం.వాసవిలత ఆధ్వర్యంలో అందజేశారు. పాఠశాల కు బల్లలు అందించిన పూర్వ విద్యార్థులను ఈ సందర్భంగా చైర్మన్ దుప్పట్ల శ్రీను, ఉపాధ్యాయులు అభినందించారు.

టేబుళ్లను ఇస్తున్న పూర్వ విద్యార్థులు

న్యాయంపూడి పంచాయతీకి జాతీయ అవార్డు

-సమృద్ధి నీటి సరఫరా విభాగంలో ఎంపిక
-11న ఢిల్లీలో రాష్ట్రపతిచే అవార్డు అందుకోనున్న సర్పంచ్ వరహాల బాబు

సర్పంచ్‌కు అభినందనలు తెలియజేస్తున్న సిబ్బంది

న్యాయంపూడి పంచాయతీ కార్యాలయం

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని న్యాయంపూడి పంచాయతీ జాతీయ అవార్డు దక్కించుకుంది. దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ శతత్ వికాస్ పురస్కార్ కింద సమృద్ధి నీటి వనరులు, నీటి సరఫరా విభాగంలో జాతీయస్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. అక్టోబర్ నెలలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు గ్రామంలో పర్యటించి, క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రామంలో ప్రతిరోజు తాగునీరు సరఫరా చేయడం, నీటి పరీక్షలు, శానిటేషన్ చర్యలు, సాగునీరు వంటివి సమృద్ధిగా ఉన్నట్లు గుర్తించి వీడియో చిత్రీకరణ చేపట్టారు. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకొని న్యాయంపూడి పంచాయితీని జాతీయ అవార్డుకు ఎంపిక చేశారు. ఈనెల 11వ తేదీన ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా సర్పంచ్ రెడ్డి వరహాలబాబు అవార్డు అందుకోనున్నారు. న్యాయంపూడి పంచాయతీ జాతీయ అవార్డుకు ఎంపిక కావడంతో పంచాయతీ అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం నిధుల నుండి కోటి రూపాయలు చెక్కును అందించనున్నారు. న్యాయంపూడి పంచాయితీకి జాతీయ అవార్డు వరించడంతో సర్పంచ్ రెడ్డి వరహాలబాబు, ఎంపిడీవో డి.సీతారామరాజు, ఎంపిటీసీ సభ్యులు గోవిందరావు, పంచాయతీ కార్యదర్శి నరసింహరాజు హర్షం వ్యక్తం చేశారు.

సర్పంచ్ కు అభినందనలు

న్యాయంపూడి పంచాయితీకి జాతీయ అవార్డు దక్కడంతో శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రెడ్డి వరహాల బాబు, పంచాయతీ కార్యదర్శి నరసింహ రాజుకు పలువురు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ రెడ్డి వరహాలబాబు మాట్లాడుతూ, పంచాయతీకి అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో సమృద్ధి నీటి సరఫరా విభాగం నిర్వహణలో తనకు సహాయ, సహకారాలు, ప్రోత్సాహం అందించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అవార్డు అందుకునేందుకుగాను సర్పంచ్ వరహాల బాబు, ఎంపిడీవో డి.సీతారామరాజు, పంచాయతీ కార్యదర్శి నరసింహరాజు ఢిల్లీ వెళ్లనున్నారు.

జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్:విశాఖ జిల్లాలో అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలని పలు జర్నలిస్టు సంఘాలు చేసిన వినతి మేరకు కలెక్టర్ హరేంద్రప్రసాద్ స్పందించారు.ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఫీజు రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తరుల విడుదల పట్ల జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖ నగర అధ్యక్షులు పి.నారాయణ, కార్యదర్శి శ్రీనివాసులు శుక్రవారం జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ను కలిసి హర్షం తెలిపారు. కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

సెవెన్ హిల్స్ కార్మికుల ర్యాలీ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్:ఎంజిఎం సెవెన్ హిల్స్ హాస్పిటల్ కార్మికులు శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసేందుకు చేసిన ప్రయత్నం ఫలించలేదు. విశాఖ జిల్లా హాస్పటల్, నర్సింగ్ హోమ్స్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సెవెన్ హిల్స్ హాస్పిటల్ వర్కర్స్ గత కొద్దిరోజులుగా, అక్రమంగా తమను తొలగించడానికి నిరసిస్తూ ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో రామ్ నగర్‌లో సాయంత్రం ర్యాలీ నిర్వహించారు. సమీపంలో టిడిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలవడానికి యూనియన్ నాయకులు ప్రయత్నించినప్పటికీ, అనుమతి లభించలేదు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి వై.రాజు మాట్లాడుతూ, హాస్పిటల్ యాజమాన్యం కార్మికులను తొలగిస్తే, ప్రత్యామ్నాయంగా వేరే పని ఎందుకు చూసుకోవడం లేదని డిప్యూటీ లేబర్ కమిషనర్ చెప్పడాన్ని తీవ్రంగా ఖండించారు. సెక్షన్ 47 ప్రకారం కార్మికులను తొలగించే అధికారం లేదన్నారు. అనంతరం డిప్యూటీ లేబర్ కమిషనర్ యూనియన్ నాయకులను పిలిచి సంప్రదింపులు చేసినా ఫలితం లేదు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కెవిపి చంద్రమౌళి, కార్మికులు కె.వరలక్ష్మి, ఫిలోమిన, జయలక్ష్మి, సిహెచ్ వెంకటలక్ష్మి, ఎ.లావణ్య పాల్గొన్నారు.

షెడ్యూల్ ప్రకారం సమావేశం నిర్వహించాలి

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం నిర్వహించనున్న మెగా పేరెంట్ - టీచర్ మీటింగ్ ఏర్పాట్లను డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శచీదేవి శుక్రవారం పరిశీలించారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించి, ఏర్పాట్లపై ఆరా తీశారు. షెడ్యూల్ ప్రకారం మీటింగ్ నిర్వహించాలని సూచించారు. ఎంఈఓ నరేష్ మీటింగుకు సంబంధించిన ఏర్పాట్లు గురించి వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారులను ప్రతి పాఠశాలకు పరిశీలకులుగా నియమించడం జరిగిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు పాల్గొనాలని కోరారు. పిల్లల చదువు, ప్రవర్తన క్రమశిక్షణ విద్యార్థుల తల్లిదండ్రులు తెలుసుకోవచ్చన్నారు. ఎం ఇ ఓ లు నరేష్, వేమగిరి నూకరాజు పాఠశాలలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సమావేశానికి సంబంధించి పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాలలకు పూల, మామిడి తోరణాల అలంకరణలు చేపట్టి, టెంట్లు ఏర్పాటు చేస్తున్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న పీడీ

ఆహ్వాన పత్రికల పంపిణీ

కొత్తకోట:రావికమతం మండలం కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగే మేగా పేరెంట్స్ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పినసరిగా హాజరు కావాలని పాఠశాల ఇన్‌ఛార్జ్ హెచ్ ఎం వాసవి లత కోరారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పాఠశాల క్రాఫ్ట్ టీచర్ పర్యవేక్షణలో విద్యార్థులు తయారు చేసిన ఆహ్వాన పత్రికలను తల్లిదండ్రులకు పంపిణీ చేసామన్నారు. పాఠశాలలో మౌలిక వసతులు, విద్యార్థి విద్యా ప్రమాణాలు, ఆరోగ్యం, మధ్యాహ్న భోజనంపై చర్చిస్తామని హెచ్ ఎం నాగేశ్వరరావు తెలిపారు.

పిల్లల్లో జెనెటిక్ కేన్సర్ గుర్తింపుపై సమీక్ష

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్:పిల్లల్లో వచ్చే జెనెటిక్ క్యాన్సర్లు ముందస్తు గుర్తింపుపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు శుక్రవారం కింగ్ జార్జ్ ఆసుపత్రి ఆంకాలజీ, పిడియాట్రిక్ విభాగపు వైద్యులతో సర్జరీ గ్యాలరీ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వి.రవి, మెడికల్ ఆంకాలజీ విభాగాధిపతి డాక్టర్ కె.శిల్ప, పిల్లల వైద్య విభాగాధిపతి బి.ఎస్.చక్రవర్తి, పిల్లల విభాగం వైద్యులు రత్నకుమారి, డాక్టర్ సందీప్‌లు హాజరైన ఈ సమావేశానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం, ఆదిలక్ష్మి త్రిపర్లలు అధ్యక్షత వహించారు. ముందుగా వీరు వైద్యుల నుండి వివిధ రకాల క్యాన్సర్లు బారిన పడిన పిల్లలకు ఎన్ని పడకల్లో వైద్యం అందిస్తున్నారు, ప్రస్తుతం ఉన్న బెడ్స్, 3,4,ఏళ్ల లోపు పిల్లల్లో వచ్చే క్యాన్సర్లు, వంశ పారంపర్యంగా వచ్చే క్యాన్సర్లు, స్కానింగ్,స్క్రీనింగ్‌పై సమీక్షించారు.ఆంకాలజీ విభాగాధిపతి డాక్టర్ శిల్ప, పిల్లల వైద్య విభాగాధిపతి డాక్టర్ చక్రవర్తిలు మాట్లాడుతూ, కమిషన్ సూచించిన వివిధ అంశాల అమలుకు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం, ఆదిలక్ష్మిలు మాట్లాడుతూ,బాలల క్యాన్సర్ల నిర్మూలనలో అందించాల్సిన సహాయ సహకారాలపై రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ సిఫారసులు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.హెచ్. లక్ష్మీ ఐ.సి.పి.ఎస్ ప్రతినిధులు బి.మమత, ఆనంద్, శకుంతల, ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ సూపరింటెండెంట్ జవహర్ పాల్గొన్నారు.

మనోహర్‌తో నాయకులు

నాదెండ్లను కలిసిన నాయకులు

ప్రజాశక్తి- మాడుగుల:జనసేన పార్టీ రాష్ట్ర పిఏసీ ఛైర్మన్, పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్‌ను మాడుగుల మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు దాసరి అచ్చితరావు దయా యాదవ్ శుక్రవారం వడ్డాదిలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మాడుగుల నియోజకవర్గంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులను, స్థితిగతులను ఆయనకు వివరించామని దాసరి అచ్యుతరావు తెలిపారు.

బాల్య వివాహాలతో అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి- మాడుగుల:బాల్యవివాహాలను అరికట్టి విద్యకు ప్రాధాన్య ఇచ్చే విధంగా తల్లిదండ్రులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీపీ రాజారాం అన్నారు. స్థానిక విశాఖ డైరీ పాల కేంద్ర వద్ద శుక్రవారం ఐసిడిఎస్ పిఓ సిహెచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన కిషోరి వికాసం కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు తాళపురెడ్డి రాజారాం, ఎంపీడీవో కొంకి అప్పారావు, టిడిపి నాయకులు పుప్పాల అప్పలరాజు, జనసేన నాయకులు రొబ్బా మహేష్ హాజరయ్యారు. ఈ సమావేశంలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. బాల్యంలో వివాహాలు అడ్డుకోవాలని ఆడపిల్లకు జీవించే హక్కు ఉందన్నారు. బాలికల అక్రమ రవాణా అరికట్టాలన్నారు. బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటివి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ నాయకులు రంజిత్ వర్మ, సూర్యనారాయణ వర్మ, లెక్కల కాశీ బాబు, ఐసిపిసి లక్ష్మి అంగన్వాడి సూపర్వైజర్లు రమణి, డి.నారాయణమ్మ, చిన్నమ్ములు, ఈశ్వరి, అంగన్వాడీ టీచర్లు, స్కూల్ టీచర్లు, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి రాజారాం

డ్రోన్‌లతో నేరాల నియంత్రణ

ప్రజాశక్తి-గొలుగొండ:జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు గొలుగొండ మండలం కృష్ణదేవిపేట ఎస్సై వై.తారకేశ్వరరావు ఆధ్వర్యంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్న అను మానిత ప్రాంతాల్లో డ్రోన్ ద్వారా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, నేరాల నియంత్రణకు ఈ డ్రోన్ సహాయ పడతాయన్నారు.

డ్రోన్‌ను పరిశీలిస్తున్న ఎస్ఐ

ఫారెస్టు భూములకు పట్టాలివ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి- మాడుగుల:రెవిన్యూ సదస్సులలో ఫారెస్ట్ భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి, కె.భవాని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని జాలంపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. జాలంపల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న ఫారెస్ట్ భూముల పట్టాలు ఇవ్వాలని గిరిజనులు తహశీల్దార్‌ను కోరగా ప్రభుత్వం ఆదేశించిన వెంటనే దరఖాస్తులు తీసుకుంటామని చెప్పడంతో గిరిజనులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ, జాలంపల్లి రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు ఇవ్వగా రెవెన్యూ సిబ్బంది దరఖాస్తులు తీసుకోవటానికి నిరాకరించారన్నారు. గత అనేక సంవత్సరాలుగా రెవెన్యూ అధికారులు చుట్టూ తిరుగుతూనే ఉన్నామని తెలిపారు.ఇప్పటికే పేదలు ఈ భూముల్లో జీడీ మామిడి తోటలు వేసు కొని ఉపాధి పొందుతున్నారని తెలిపారు. పట్టాలు ఇవ్వక పోవడంతో ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందలేదని తెలిపారు.వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోని పోడు ఫారెస్ట్ భూములకు, డి పారం భూములకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు.

నినాదాలు చేస్తున్న సిపిఎం నాయకులు